

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 11, జనవరి 2024 16 పేజీలు


## పట్టభద్రులు తమ ఓటు నమోదు చేసుకోవాలి



9లో..

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త-బాలసముద్రం:*
రాష్ట్రంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లా పట్టభద్రులు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ దిశగా రాజకీయ పార్టీలు నాయకులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఓటు నమోదు



వివరాలు 2 లో..

# దస్తావేజుకో... ధర

- రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వసూలు ఇలా...
- రిజిస్ట్రేషన్‌కు రూ.5వేల నుంచి 20వేల వరకు
- లిటిగేషన్ డాక్యుమెంట్లకు ఆస్తి విలువను బట్టి పర్సంటేజ్
- వివాదాల్లో ఉన్న భూములు, ఆస్తులకు రూ.లక్షకు పైగా

*పరకాల- ప్రభాతవార్త:*
రిజిస్ట్రేషన్ కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారింది. ఇక్కడ ప్రతి పనికంటూ ఫిక్స్డ్ రేట్ నిర్ణయించారు. ఈ నిర్ణీత మొత్తం సమర్పించకుంటేనే కార్యాలయాల్లో పనులవుతాయి. కార్యాలయానికి నేరుగా వెళితే అక్కడ పట్టించుకునే నాథుడే ఉండడు. గంటల తరబడి వేచి ఉన్నా.. పని జరగదు. కేవలం డాక్యుమెంట్ రైటర్ల ద్వారా వెళితేనే అధికారులు పనిచేసి పెడుతున్నారు. పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వసూల్ దందా పరిపాటిగా మారింది. దీంతో సామాన్యులు చేసేదేమి లేక తప్పనిసరి పరిస్థితుల్లో డాక్యుమెంట్ రైటర్లనే ఆశ్రయిస్తున్నారు.

**డాక్యుమెంట్ రూ.1500....**

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించారు. ఒక్క డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ జరిగితే రూ.1500 చొప్పున ఇవ్వాల్సిందే. ఆస్తివిలువ రూ. కోట్లలో ఉంటే ఈ మొత్తం పెరుగుతంది. కనీసం రూ.ఐదు వేల నుంచి రూ.20వేల వరకు వసూలు చేస్తుంటారు. మార్ట్‌గేజ్ డాక్యుమెంటుకు మరో రేటుంటుంది. లిటిగేషన్ డాక్యుమెంట్ తగిలితే చాలు వారి పంట



వివరాలు 2 లో..

# పుట్టగొడుగుల్లా అక్రమ.. లే అవుట్లు



- నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు
- మోసపోతున్న అమాయక ప్రజలు
- ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ లే అవుట్లు
- సర్వే నెంబర్ 47, 48, 61 పర్మిషన్ ఇవ్వద్దంటున్న స్థానికులు
- పర్మిషన్ రాక ముందు ప్లాట్లు చేసిన రియల్టర్లు, ప్లాట్ల అగ్రిమెంట్లు
- ఇటీవల అక్రమ లే అవుట్‌ల బండరాలను తొలగించిన తాసీల్దార్

*ప్రభాతవార్త ప్రతినిధి-వరంగల్:*
వరంగల్ జిల్లా నెక్కొండ మండల ప్రజల్లో ట్రెండ్ మారింది. ప్రస్తుతం గ్రామాలు వదిలి మండల కేంద్రంలోని ప్రాంతాల్లో నివాసాలు నిర్మించు కునేందుకు సుముఖత చూపుతున్నారు. దీంతో కొంతమంది రియల్టర్లు ఇదే అదునుగా భావించి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు అనుకోని ఉన్న వ్యవసాయ భూము లను తక్కువ రేటుకు కొనుగోలు చేసి భూమిలో అక్రమ లే అవుట్‌లు నిర్మించి అమయాక ప్రజలకు ఆశలు కల్పిస్తూ కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోవడం విశేషం. సాధారణంగా వ్యవసాయ భూమిలో గృహ

## జిల్లాలో మత్తు పదార్థాల... నియంత్రణకు చర్యలు



9 పేజీ

-కలెక్టర్ సిక్తా పట్నాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*
జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరేన్స్ హాల్‌లో డ్రగ్స్ నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో

## యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలి

**కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,ప్రభాతవార్త*
నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ందుకు ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యకలాపాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 16మండలాల్లో 461 గ్రామ పంచాయతీలు ఉండగా 45లక్షల కూలీ పనులకు గాను



16లో..

46లక్షల కూలీ పనులు జరిగినట్లు, 102.52శాతంతో ఉన్నామన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద 316పనులు ఐదు శాఖల ద్వారా చేపట్టామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలు పరిరక్షించేందుకు చేపట్టిన పల్లెప్రకృతి వనాలలో భాగంగా 702నిర్మాణాలు జరిగినట్లు వివరించారు. జిల్లాలో ఆసరా పెన్షన్ల కింద 27కోట్లు చెల్లించడం జరుగుతుందన్నారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్

## సమన్వయంతో పనిచేసి నేరాలను కట్టడి చేద్దాం

9 పేజీ

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*
స్థానిక పోలీసులు, కేంద్రబలగాలు సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించడం మరింత సులభతరం అవుతుందని

# దస్త్రానికో ధర!

**మొదటి పేజీ తరువాయి :**

వారి పంట పండినట్టే. ఆస్తి విలువను బట్టి పెద్ద మొత్తంలో వసూలు చేస్తుంటారు. వివాదాల్లో ఉన్న భూములు, ఇత ఆస్తులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ లేనివి, పాసుబుక్కులు సరిగ్గా లేక పోవడం, డెత్ సర్టిఫికెట్లు సమర్పించ కపోవడం వంటి లోపాలున్న డాక్యుమెంట్లకు ఏకంగా రూ.లక్షలకు పైగా వసూలు చేస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్‌కు వేళ్ల నూతన వధూవరులకు కూడా వీరు వదలరు. వీరు కూడా డాక్యుమెంట్ రైటర్ల ద్వారానే రావాల్సిందే. సొసైటీలు, ఫర్మ్ రిజిస్ట్రేషన్‌కు రూ.5వేల నుంచి తాహతను బట్టి ముట్ట చెప్పాల్సిందే. ఇలా ఓ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం రూ. 1500 వసూలు చేస్తారు.

**నిత్యం రూ. వేలల్లో వసూళ్ల దందా...**

పరకాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిత్యం కనీసం 10 నుంచి 20 వరకే డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతుంటాయి. ఈ లెక్కన సంబంధిత అధికారి ఆదాయం రోజుకు రూ.20వేల నుంచి రూ. 40వేల వరకు ఉంటుందనేది బహిరంగ రహస్యమే. ఇందులో కొంత మొత్తాన్ని పై స్థాయి అధికారులకు ఇచ్చుకోవాల్సి ఉంటుందని... అందుకని.. లెక్కలో ఏ మాత్రం తగ్గినా కుదరదని ముక్కుపిండి వసూలు చేస్తుండటం పరిపాటే.

# పుట్టగొడుగుల్లా అక్రమ లే అవుట్లు

**మొదటి పేజీ తరువాయి :**

నిర్మాణాలు చేపట్టాలంటే నిబంధనల ప్రకారం పంచా యతీ అప్రోవల్‌లో రెవెన్యూ కార్యాలయంలో ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలి.అందుకు నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి రాయల్టి చెల్లించి అనుమతులు పొందాలి.ఆ తరువాత వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చిన తరువాత అక్కడ లే అవుట్ నిర్మించుకోవాలి.అయితే నెక్కొండ మండల కేంద్రంలో నిబంధనలకు నీళ్ల వదిలేశారు.వ్యాపారులకు రెవెన్యూ అధికారులకు మధ్య ఎటువంటి ఒప్పందం జరిగిందో అంటూ





పలువురు గుసగుసలాడుతున్నారు.మీరు చేస్తున్న పనికి అమాయక ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి లక్షల రూపాయలు మోసపోవడం జరుగుతుంది.ఇటీవల మండల కేంద్రంలోని సమీపంలోని సర్వే నెంబర్ 47, 48, 61 సుమారు 7 ఎకరాల భూమిలో లే అవుట్‌లు నిర్మించేందుకు మట్టిని తోలి చదును చేసి సిద్ధంగా ఉంచారు.రెవెన్యూ, పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఇదంతా జరుగుతున్న తమకేమీ పట్టనట్లు రెవెన్యూ, పంచాయతీ అధికారులు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది.గ్రామీణ ప్రాంతాల ప్రజలు మండలకేంద్రంలో గృహ నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తిని చూపడం వీరికి ఆసరాగా మారింది.దీంతో ఒక ఎకరం సుమారు 50 లక్షలు కొనుగోలు చేసి లే అవుట్ వేసి టోకెన్ మీదనే ఒక కోటీ 50 లక్షలకు విక్రయ ఒప్పందం జరిగినట్లు సమాచారం.

**లే అవుట్ పేరుతో అమ్మకాలు....**

లే అవుట్ పర్మిషన్ రాకముందే స్థలాన్ని చదును చేసి దానిలో వెంచర్ ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు లే అవుట్ ప్లాట్లుగా విక్రయ అగ్రిమెట్లు చేసుకోవడం గ్రామీణ ప్రాంత ప్రజలను మోసం చేసే విధంగా రియల్టర్లు అదే పనిగా తమ వక్రబుద్ధిని చూపిస్తున్నారు.లేఅవుట్ పర్మిషన్ రాకముందే స్థలంలో ఒక ప్లాట్ కూడా ఏర్పాటు చేయడం డిటిసిపి నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేశారు.కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా చూడాలని నెక్కొండ మండల ప్రజలు కోరుతున్నారు.

**తాసీల్దార్‌ను వివరణ కోరగా...**

ఈ విషయం పై తాసీల్దార్ రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా తాము ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.గతంలో వేసిన లే అవుట్‌లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లయితే ఉపేక్షించేది లేదని తెలిపారు.

## ఉల్లిధర తగ్గిందోచ్...

### రూ.40కు కిలో విక్రయం

*పరకాల- ప్రభాతవార్త:*

పక్షం రోజుల క్రితం వరకు రూ.100 కిలోకు పైగా అమ్ముడుపోయిన ఉల్లి ధర మెల్లిమెల్లిగా దిగివస్తోంది. నిత్యవసర వస్తువుల్లో ఒకటైన ఉల్లి ధర పెరగడంతో సామాన్యులు అవస్థలు పడ్డారు. ఉల్లి కొనుగోలు చేయాలంటే ఆందోళన చెందారు. కానీ పదిహేను రోజులుగా ఉల్లి ధర దిగివస్తోంది. పరకాలలో రూ.40కే కిలో ఉల్లిని విక్రయించారు. రోజువారీ మార్కెట్‌లో రూ.40 నుంచి రూ.50 వరకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొంటున్నారు. కానీ ఈ సారి రైతులు సాగు చేయకపోవడంతో పక్క రాష్ట్రాలపై వ్యాపారులు ఆధారపడ్డారు. మహారాష్ట్ర నుంచే అధిక శాతం ఉల్లిని దిగుమతి చేసుకొంటున్నారు. అక్కడి రైతులు రబీలో పండించిన ఉల్లిగడ్డను భారీగా ఇళ్లలో దాచుకుంటారు. ఆర్థిక అవసరాలకు అనుగుణంగా వ్యాపారులకు విక్రయిస్తున్నారు. వారు గోదాముల్లో నిలువ చేసుకొని ఏడాది పొడవునా వ్యాపారం సాగిస్తారు. ఈ సారి మహారాష్ట్రలో ఉల్లి సాగు గణనీయంగా తగ్గింది. వరుస వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గింది. ఇది పరోక్షంగా తెలంగాణాపై కూడా పడింది. దీంతో ధర పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది కిలోకు రూ.15 నుంచి రూ.18 పలికిన ఉల్లి ధరలు రెట్టింపయ్యాయి. గత అక్టోబర్‌లో రూ.25కు కిలో ధర పలకగా నవంబర్, డిసెంబర్‌లో రూ. 100కు పైగా ధర పెరిగింది.

## పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహాక సమావేశం

### పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బుధవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటిఆర్ నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహాక సమావేశానికి వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి

*ప్రభాతవార్త-సుబేదారి:*



వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా హనుమ కొండ జిల్లా పర్యటనలో ఉన్న మధ్యప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ బుధ వారం ఉదయం బిజెపి హనుమ కొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివరాజ్ సింగ్ చౌహాన్‌కి వేదపండితులు ఆశీర్వచనాలు మరియు తీర్థప్రసాదాలు అందజేశారు.వరంగల్ పార్లమెంట్ ప్రభారీ డా.వి.మురళీధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌విఎస్ఎస్ ప్రభాకర్, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, డా.విజయ్ చందర్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు కొలను సంతోష్ రెడ్డి, గుజ్జుల మహేందర్ రెడ్డి, తీగల భరత్ గౌడ్, తోపుచెర్ల మధుసూధన్ రావు, కనుకుంట్ల రంజిత్, వీసం రమణ రెడ్డి, నిఖిల్ రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12న మెగా రక్తదాన శిభిరం...

## హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేయండి

-రక్తదానం మరో వ్యక్తికి ప్రాణదానంతో సమానం..

-సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి

*పెద్దఅడిశర్లపల్లి,జనవరి10,(ప్రభాతవార్త):*

ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నల్లగొండ రివర్ నిమ్స్,సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో పిఏపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరం,హెల్త్ క్యాంప్‌ను మండలంలోని ప్రజలు,యువకులు విజయవంతం చేయాలని పిఏపల్లి వాసి నల్లగొండ సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న పిఏపల్లి మండల కేంద్ర ంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద రక్తధాన శిభిరం,హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది,శుక్రవారం ఉదయం 9గంటల సమయం నుంచి మధ్యాహ్నం 1గంటల సమయం వరకు క్యాంప్ నిర్వహించబడును, పిఏపల్లి మండల కేంద్రం,పరిసర ప్రాంతం యువకులు,ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,ఈ క్యాంప్‌లో పేరు నమోదు చేసుకున్న వారికి అన్ని రకాల సాధారణ శస్త్ర చికిత్సలు,జనరల్ సర్జరీలు,మరియు



బి.పి.ఈసీజీ,జీఆర్‌బిఎస్ వంటి రక్త పరీక్షలు కూడా ఉచితముగా చేయ బడును, రక్తదాతలందరూ రక్తదానం చేసి ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు, మీరు చేసే రక్తదానం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు, ఆసక్తి కలవారు క్యాంప్ ఫోన్ నెం, 9121212541,9121212542,9121212543 గల నెంబర్లుకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

## తేనెపల్లి తండాలో బోరుపాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

### కల్వపల్లి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*గుర్రంపోడ్, జనవరి 10, (ప్రభాతవార్త):*

గిరిజనుల అభ్యున్నతి కోసమే గురి వికాసం అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తేనెపల్లి తండా తేనెపల్లి గ్రామాలలో డిఆర్‌డిఏ జియాలజిస్ట్ ఈసం నాగరాజు ఆధ్వర్యంలో గిరి వికాస్ పథకం కింద గిరిజనులకు మంజూరైన 17బోర్లను ప్రారంభించి మాట్లాడారు. గిరిజనులు తమకున్న మిట్ట భూములను వర్షాధారంపైన ఆధారపడకుండా బోర్లు మంజూరుచేసి తమ భూముల్లో తరి, పండ్ల తోటల పెంపకం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ప్రభుత్వం ఉచితంగా బోరు వేయించడం జరుగుతుందని అన్నారు. అనంతరం కల్వపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేవరకొండ నల్లగొండ ప్రధాన దారి నుండి కల్వపల్లికి బిటిరోడ్డు మరమత్తులు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీపాద సుధాకర్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తగుళ్ళ సర్వయ్య సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్, సర్పంచులు మారం కౌసల్య భాస్కర్‌రెడ్డి, చనమల్ల రజిత ప్రతాపరెడ్డి, పాడితరజిత నాగరాజు నాయక్, పాడిత్య నరసింహ నాయక్, జోహార్ నాయక్, కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, బాల్కూరు నగేష్, షేక్ సయ్యద్మియా షేక్, ఆదర్శ జి. కిరణ్ తగుళ్ళయాదయ్య, కువ్వం అమరేందర్‌రెడ్డి, వడ్డిరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వెంకన్న హేమా నాయక్ రమేష్, నాయక్, శ్రీను నాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

*చిట్యాల, జనవరి 10, (ప్రభాతవార్త):*

వాసవిక్లబ్ చిట్యాల లెజెండ్, వాసవి వనిత క్లబ్ చిట్యాల నూతన కార్యవర్గాలను బుధవారం ఎన్నుకున్నారు. లెజెండ్ అధ్యక్షునిగా ప్రొద్దుటూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మేడిశెట్టి ఉమాశంకర్, కోశాధికారిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ అధ్యక్షురాలిగా వనమా హైమావతి, ప్రధాన కార్యదర్శిగా వనమా మౌనిక, కోశాధికారిగా పోలా సరితలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరెల్లి సతీష్, జోన్ చైర్మన్ గుండా శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, శీలా సత్యనారాయణ, బుస్సా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా నిర్మించిన సైన్ బోర్డులను తొలగించిన జిడబ్ల్యూఎంసి



ప్రభాతవార్త-బాలసముద్రం: హనుమకొండ జిల్లా నగరంలో కాళోజీ జంక్షన్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు పలు నాలాలపై షాపింగ్ మాల్ యజమానులు అక్రమంగా నిర్మించిన సైన్ బోర్డులను జిడబ్ల్యూఎంసి,టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు.పుట్‌పాత్ పై నిర్మించిన చిరు వ్యాపారులకు దుకాణాలను తొలగించారు.రోడ్లకు ఇరువైపులా ఉన్న నాలాలపై సైన్ బోర్డులు నిర్మించడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల ప్రజల ఫిర్యాదు మేరకు సైన్ బోర్డులను తొలిగిస్తున్నామని మున్సిపల్ అధికారులు తెలియజేశారు.

## సుభాష్ లంబానిని కలిసిన టీఎన్‌జీవోస్



ప్రభాతవార్త- సుబేదారి: టీఎన్‌జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ నేతృత్వంలో టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యాలయం నాంపల్లిలో ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సుభాష్‌లంబానిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి సోమయ్య, కేంద్ర నాయకులు శ్యాంసుందర్, రాములునాయక్, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై బయలుదేరిన అయ్యప్పస్వాములు



భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బుధవారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో గురుస్వామి తండ వెంకటేష్ ఆధ్వర్యంలో 16 మంది అయ్యప్పస్వాములు ఇరుముడి కట్టుకున్నారు. ఈ సందర్భంగా గణపతి హోమం, స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించి భజనలు చేసి ఇరుముళ్ళు కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు. శబరిమల యాత్రకు బయలుదేరుతున్న వారిలో గురుస్వాములు రేపాక జగన్, దొంత సుదర్శన్, తండ నాగేష్, తండ రమేష్, శెట్టి శ్రీనివాస్, కుసుమ నరసింహ, గంట స్వాములు, చేరాల లింగస్వామి, శెట్టి మనీష్, కత్తి స్వాములు, కన్నె స్వాములు, శబరిమలై బయలుదేరారు.

## గార్ల రైల్వేస్టేషన్‌లోని సమస్యలను పరిష్కరించాలని వినతి



గార్ల, జనవరి10 ప్రభాతవార్త: గార్ల రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికుల సౌకర్యార్థం కనీస వసతులు, పలుసమస్యల పరిష్కారం, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలుపుదల చేయాలని కోరుతు స్థానిక రైల్వే ప్రయాణికుల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దక్షిణమధ్యరైల్వే జిఎం అరుణ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. డోర్నకల్ సందర్శన కోసం వచ్చిన జిఎంను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గార్లరైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఇంటర్‌సిటీ, శాతవాహన,లను నిలుపుదల చేయాలన్నారు. ఎగువ, దిగువ ప్లాట్‌ఫాంలను పెంచాలని, స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా ప్యాసింజర్ రైళ్ళను యదావిధిగా తిరిగి కొనసాగించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని, స్టేషన్‌లో ప్రయాణికుల కోసం వేచిఉండుగదిని ఏర్పాటు చేయాలని, స్టేషన్‌అభివృద్దికి నిధులు విడుదల చేయించి ఏర్పాటు చేపట్టుటకు కృషి చేయగలరని వినతి పత్రంలో కోరినట్లు వారు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో జితేందర్ అగ్రవాల్, రైల్వేప్రయాణికుల కమిటి పానుగంటి రాధాకృష్ణ, కందునూరి శ్రీనివాస్, కందునూరి ఈశ్వరలింగం, ముదులాకర్ శివాజీ, గిన్నారపు మురళి తారక రామారావు, బాగంలోకేశ్వరరావు, ఉపేందర్‌యాదవ్, తదితరులున్నారు.

## ఎల్‌వోసీ చెక్ అందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



వలిగొండ, ప్రభాతవార్త : అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బుర్ర రమేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.5లక్షల విలువ గల చెక్కును బుధవారం భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బాధితుని కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, ఆరూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి గౌటె ఫౌండేషన్ సాయం

రాజాపేట, ప్రభాతవార్త : రాజాపేటలోని సీత రుక్మమ్మ కుటుంబానికి బుధవారం గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గౌటె పద్మ లక్ష్మణ్, రేగుశ్రీశైలం, రామ్‌గొల్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, పొట్టబత్తిని వెంకటేష్, వరిమడ్ల కనకయ్య, భరత్, బాబు, అరుణ్, పొట్టబద్దుని భద్రయ్య, గుర్రం బాబు, నరహరి, చుంచు నారాయణ, ఆడెపు శేఖర్, సకినాల ఉపేందర్, చిరంజీవులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుదాం



చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త: ప్రతి ఉపాధ్యాయుడు తమ హక్కుల కోసం పోరాడుతూనే తమ బాధ్యతల పట్ల నిబద్ధతతో ఉండాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఆంగోతు భద్రయ్య, మండల నోడల్ అధికారి సరళ అన్నారు. బుధవారం జిల్లి హైస్కూల్ ఆవరణంలో డీటీఎఫ్ క్యాలెండర్, డైరిని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి ప్రభుత్వ పాఠశాల ఉండాలి అనే నిర్ణయంను స్వాగతిస్తూన్నామన్నారు. మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించడంతో సరిపోదు. విద్యార్థులు నమోదుకు ప్రభుత్వం, ప్రజల నుండి అందరి సహకారం అవసరం అలా చేయకుండా విద్యార్థులు లేనిచోట టీచర్లు వేతనాలు పొందుతున్నారని విమర్శించడం సరికాదన్నారు. డీటీఎప్ సంఘ సభ్యులు వృత్తి పట్ల అంకిత భావం చిత్తశుద్ధి కలిగి పేద ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం నుండి రావాల్సిన వృత్తిపరమైన, ఆర్థికపరమైన హక్కుల కోసం పోరాటంలో ముందు వరుసలో ఉంటారని అన్నారు. ప్రధాన కార్యదర్శి యాకయ్య, సంఘ నాయకులు ఉమాశంకర్, కొమురయ్య, కట్టస్వామి, వెంకటేశ్వర్లు, సుదాకర్, నల్ల రవి, ఈర్య, కుమారస్వామి, వెంకన్న, నర్సయ్య, సౌమ్య, శిల్ప, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట

నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త: నర్సంపేట డివిజన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు రేపు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ ఆర్.నరేష్‌రెడ్డి తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఆధార్‌కార్డు జిరాక్స్ ఇదే రోజు ఉదయం 9గంటలకు హాజరుకావాలని తెలిపారు.

## ఎంపికైనా లబ్దిదారులకు దళిత బంధు నిధులను విడుదల చేయాలి



నెక్కొండ, జనవరి 10, ప్రభాతవార్త: నెక్కొండ మండల కేంద్రంలో దళిత బంధు లబ్దిదారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి పెద్ద ఎత్తున నినాదాలు చేసిన అనంతరం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కి వినతిపత్రం బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారుల సమక్షంలో దళిత బంధు పథకానికి అర్హులుగా ఎంపికైనా మాకు ఇప్పుడున్న నూతన ప్రభుత్వం ఎలాంటి వివక్షత చూపకుండా,ఎలాంటి రాజకీయం చేయకుండా దళిత బంధు నిధులను విడుదల చేసి దళితులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు ఈదునూరి యాకయ్య, జనార్ధన్, మాతంగి రాజు, ఈదునూరి వెంకన్న, కోర్లపాటి ప్రభాకర్, తడుగుల జనార్దన్, కందిక శ్రీనివాస్, మైదం రాజు, కందిక శ్రీను, ఈదునూరి విజేందర్, చెరుకు యకంతం, బిర్రు సతీష్, తాటికాయల యకయ్య, కొంగర రవి, గజ్జల సంపత్, గాలి రమేష్, మంద రామస్వామి, ఒరుగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరన్న కళ్యాణం మహోత్సవం

-పట్టు వస్త్రాలు సమర్పించిన ఈవో కిషన్‌రావు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం రోజున వీరభద్రుని కళ్యాణ మహోత్సవానికి ఆలయ ఈవో కిషన్ రావు అర్చకులు వేదమంత్రాలతో పట్టు వస్త్రాలు మేళతాళాలతో సమర్పించారు. లోకకళ్యాణార్థం ఉత్సవమూర్తులైన వీరభద్ర భద్రకాళి అమ్మవార్లను విశేషంగా అలంకరించి మేళతాళాల మధ్య కళ్యాణ మండపమునకు సమస్త భక్తుల మధ్య తోడుకొని వచ్చి స్వరాంగ సుందరంగా అలంకరించబడిన ఆలయ కళ్యాణ మండపం నందు పండితుల చేత వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, ఎంపీడీఓ



ఎల్.భాస్కర్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, చిట్టంపల్లి ఐలయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, కొలుగూరి రాజు, ఊస కోయిల ప్రకాష్, నేతల ఆఆర్డబ్ల్యూఎస్ అధికారి రాజా మల్లారెడ్డి, ఆదరి రవీందర్, ఒద్దుల సంపత్, నేతల మోహన్, మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతి, పిడిశెట్టి కనకయ్య, చంద్రశేఖర్ గుప్తా, మంగ రామచంద్రం, చెప్పల ప్రభాకర్, లక్ష్మణ్ నాయక్, మాదుగుల సంపత్, గుడికందల రాజు, మాదుగుల చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఆరే సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

-హాజరైన ఆరే సంఘం జిల్లా అధ్యక్షుడు రామారావు

ఎల్కతుర్తి, ప్రభాతవార్త :

మండలంలోని దామెర చింతలపల్లి మండల కేంద్రంలో ఆరే సంఘం జిల్లా నాయకులు హింగే శివాజీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు ఆధ్వర్యంలో బుధవారం ఆరే సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడుస్తున్న ఆరె సంఘం నాయకులు అందరూ కలిసి ఐక్యంగా ఉండాలని అన్నారు. ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన



అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివాజీతో పాటు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, అరే సంఘం మండల అధ్యక్షుడు కుడితాడి రాజు, అరే సంఘం గ్రామ అధ్యక్షుడు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పల్లగుట్ట పాఠశాలలో బాలిక సాధికారత సదస్సు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



చిల్పూర్ మండలం పల్లగుట్ట ఉన్నత పాఠశాలలో బాలిక సాధికారత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ గన్పూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎదుర్కొంటున్నటువంటి బాలిక వివక్ష, విమెన్ ట్రాఫికింగ్ తదితర సమస్యలు వాటిని అధికమించడానికి వారు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిడి నరసింహారెడ్డి, చిల్పూర్ ఎస్సై వినయ్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ మర్రి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను అందించిన ఎస్సై అభినవ్

కాటారం, జనవరి 10, ప్రభాతవార్త



కాటారం మండలంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బుధవారం కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తిరిగి గుర్తించి నేరుగా వారికి అందించారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి పోగొట్టుకున్న సంతోషం ప్రమీలకు సంబంధించిన ఫోన్‌ను గుర్తించి అందజేశారు ఈసందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కేసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త



కేసముద్రం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఇదే పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల (1993-94 ఎస్ఎస్‌సి బ్యాచ్) ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యలో తమ వంతు సహకారమందిస్తామన్నారు. మొత్తం 64 మంది ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ అందజేసారు. కార్యక్రమంలో ఎంపిటిసి తమ్మడపల్లి రజనీకుమార్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల చంద్రయ్య, పూర్వ విద్యార్థులు మహేందర్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి, ఎండి అమీర్, శ్యామల వెంకన్న, వద్దిరాజు శ్రీనివాస్, కొలిపాక నారాయణ, పెద్దూరి రమేష్, ప్రేమ్‌చందర్, రజిని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చాలాన్ల గడువు పొడిగింపు

ప్రభాతవార్త-సుబేదారి:



పెండింగ్ చలాన్లపై ప్రభుత్వం గడువును పొడిగించింది. ఈ నెల 31వ తేదీ వరకు పెండింగ్ చలాన్ల చెల్లించే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది. వాహనదారులు దిచక్ర వాహనాలు ఆటోలపై 80శాతం ఆర్టీసీ బస్సులపై 90శాతం రాయితీలను విధించింది. ఈ సదా అవకాశాన్ని వాహనదారులు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేసింది.




## యువత మత్తు భారిన పడొద్దు

-కాటారం ఎస్సై మ్యాక అభినవ్

-ప్రభుత్వ కళశాలలో అవగాహన సదస్సు



కాటారం, జనవరి 10, ప్రభాతవార్త

యువ మత్తు భారిన పడకుండా ఉండకుండా ఉండేందుకు గాను కాటారం ఎస్ఐ కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా యువ పెడదారిన పడకుండా తగు చర్యలు చేపట్టాలని. గుట్కా, గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా చూసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

-కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్



కాటారం, జనవరి 10, ప్రభాతవార్త

కాటారం మండలంలో నిషేధిత వ్యాపారలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మెడికల్, పాన్ షాప్‌ల నిర్వాహకులతో నిషేధిత అక్రమ గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాపై అవగాహనను నిర్వహించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పోలీస్ సిబ్బంది, మెడికల్ వ్యాపారులు, పాన్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ప్రతి వ్యక్తికి మానసిక ఉల్లాసం

-క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేసిన తూటి భాస్కర్ రెడ్డి

మహముత్తారం, జనవరి 10, ప్రభాతవార్త

క్రీడలతో ప్రతి వ్యక్తి మానసిక ఉల్లాసం కలుగుతుందని డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌లో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నవరాం నాయక్, మాజీ ఎంపిటీసీ వావిళ్ల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.






# వరంగల్ పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:
హనుమకొండ పశ్చిమ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులంతా తెలంగాణ భవనకు బయలుదేరారు.వారు బయలుదేరుతున్న బస్సును బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బుధవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఉన్నందున బుధవారం మూడు బస్సులలో 150 మంది ముఖ్య నాయకులతో కలిసి తెలంగాణ భవన్‌కు బయలుదేరుతున్నామని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని మాజీ చైర్మన్లు, కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో ఈ బస్సుల్లో ప్రయాణిస్తున్నామని తెలిపారు.మూడు బస్సులలో 150 మంది వెళ్తున్నామని,వరంగల్ పార్లమెంట్ లో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, వరంగల్



పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్ధర్ గౌడ్, కార్పొరేటర్లు విజయలక్ష్మి , బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, సంకు నర్సింగ్, గుంటి రజిత శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, మీద దీపా,అనుబంధ సంస్థల నాయకులు తరలి వెళ్లారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:
భీమదేవరపల్లి మండల పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరించారు. బుధవారం పీఆర్టీయు మండల అధ్యక్షుడు సంతోష్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, రాజేందర్ రెడ్డి, కే.రాజేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, మహంకాళి రాజేశ్వరి, శ్రీకాంత్, షహనా, కళ, కరణ్, మూర్తి, సూధారాణి, శ్రీధర్ రెడ్డి, రఘు, హిమ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ కబడ్డీ క్రీడ ఉత్సవాలు

పర్వతగిరి, జనవరి 10, ప్రభాతవార్త
వరంగల్ పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలోని తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం 11వ వార్షికోత్సవ వర్ధన్నపేట జోనల్ స్థాయి గ్రామీణ క్రీడ ఉత్సవాలను నూతన సంవత్సర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ నెల 13, 14, 15 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు వల్లందాస్ చిన్న రంగయ్య మరియు టీఎస్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నరుకుడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు వల్లందాస్ రాజేంద్రప్రసాద్‌లు నిర్వాహకులు తెలిపారు.ఈ క్రీడల్లో గెలుపొందిన జట్టులకు మొదటి బహుమతి నగదు 10,016 ఇస్తున్నటువంటి అత్తి రేవతి కుమార్ వడ్లకొండ ఎంపీటీసీ రెండో బహుమతి నగదు 7,016, దాత అమడగాని రాజు యాదవ్ వడ్లకొండ గ్రామ సర్పంచ్ మూడో బహుమతి నగదు 5,016



దాత జుట్టుకొండ మాధవి రాజు వడ్లకొండ వార్డ్ మెంబర్ నాలుగో బహుమతి నగదు 3,016 జుట్టుకొండ రమేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ వడ్లకొండ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి రావాలని సహాయం చేసిన టువంటి దాతలు వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, కర్మిక దుర్గారావు ఫీల్డ్ దాదా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జుట్టుకొండ సుశీల పెద్ద నర్సయ్య ఫీల్డ్ దాత మాజీ సర్పంచ్ వడ్లకొండ, పుస్కూరి వసంతరావు వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ముత్తినేని మధు, జుట్టుకొండ చిన్న ఎర్రయ్య, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం క్రీడాకారులకు దుస్తుల పంపిణీ చేసినవారు బల్లె రాజు గౌడ్, వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దాడి లింగయ్య, పట్టాపురం రాజు గౌడ్ వార్డ్ మెంబర్ వడ్లకొండ, పట్టాపురం వెంకట్ రాజ్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వడ్లకొండ తెలంగాణ అంబేద్కర్ సంఘ పెద్దలు వల్లందాస్ యాకయ్య, వల్లందాస్ స్వామి, వల్లందాస్ ఎల్లయ్య కేసీఆర్, యాకయ్య, నరుకుడు సాలయ్య, నరుకుడు రంగయ్య, మంద కొమ్మలు, నరుకుడు సాయిలు, వల్లందాస్ సాయిలు, ఐలయ్య, డెక్క కనకయ్య, కొమురయ్య, ఉప్పలయ్య, మంద కొమురు మల్లు, ఏటియా, సోములు, కుమార్ అదే విధంగా ఎంట్రీ ఫీజు రూపాయలు 300 చెల్లించాల్సి ఉంటుందన్నారు.పూర్తి వివరాలకుసంప్రదించవలసిన నెంబర్లు 9398726308, 9908364036, 9505024232లో ఆసక్తి గల క్రీడాకారులు సంప్రదించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 184/85 ఆధ్వర్యంలో నిర్వహించబడును. వర్ధన్నపేటలోని ప్రతి ఒక్క క్రీడాకారులు స్పందించి విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు.

# నిరుపేదలకిచ్చిన భూమిని కబ్జా చేసిన సివంగి..!

**నకిలీ పట్టాలతో భూములమ్ముతున్న మయా లేడీ!**
**ఫిర్యాదు చేస్తే.... అత్యాచారం నిందలు**
**బిఆర్ఎస్ నేతల అండదండలు**
**ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అందించాలి!**

పరకాల- ప్రభాతవార్త
ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన భూమి అది. దానిని దర్జాగా కబ్జా చేసిందామె! అనుకున్న వారిపట్ల సివంగిలా మారుతోంది. నకిలీ పట్టాలు సృష్టించి భూమిని అమ్ముతున్న మాయలేడీ ఉదాంతమిది. 1996లో అప్పటి తహసీల్దార్ జీఎంషా హయాంలో రాజుపేట గ్రామంలో ఇల్లులేని వారికి అసైన్డ్ భూమిని సర్వే నెం.18లో కేటాయించారు. ప్రస్తుతం రాజుపేట పరకాల పురపాలకంలో వెళ్లిన గ్రామం. ప్రస్తుతం అది ఆరు వార్డు. దానికి కౌన్సిలర్ దామెర మొగిళి. ప్రస్తుతానికి వస్తే ఆ మాయా లేడి తండ్రి హయాంలో నిరాశ్రయుల కోసం గ్రామ శివారు సర్వే నెంబర్ 18లో భూమిని కేటాయించారు. ఆ పట్టాలను పొందిన సదరు మాయాలేడి తండ్రి లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడానికి తాను ఆ భూమిని మంజూరి చేయడానికి ఖర్చులు పెట్టానని లబ్ధిదారులకు ఇవ్వకుండా తనవద్దనే ఉంచుకుంది. ఎంతైనా ప్రభుత్వ భూమి ఏం కాదు అని లబ్ధిదారులు ఆశించి 2021 జులై 21న అక్కడ జరుగుతున్న విషయం ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో పురపాలక కమీషనర్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో విచారణ కోసం వెళ్లిన తహసీల్దార్ జగదీశ్వర్ సమక్షంలోనే కౌన్సిలర్ దామెర మొగిళిపై సదరు మాయాలేడి దాడి చేసి కొట్టడం గమనార్హం. దాంతో తహసీల్దార్ పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి వెళ్లారు. దీనిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**పురపాలకం కుమ్మక్కయిందా..?**
ఈ విషయంలో మాయాలేడి పురపాలక కమీషనర్, వైస్ చైర్మన్‌లను మచ్చిక చేసుకొని నకిలీ పట్టాలను పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు అసలైన లబ్ధిదారులకు పట్టాలు అందించకుండా మాయాలేడి ఆమె తండ్రి అద్దారిన ప్లాట్లు అమ్ముకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పురపాలక సంఘం అనుమతులు లేకుండానే ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నా పురపాలక సంఘం కల్లులేని కబోదా అంటూ బాధితులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఆ ప్రాంతానికి చేరువలో ఉన్న వైస్ చైర్మన్ అండతో ఈ తంతు కొనసాగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి.

**రంగంలో రౌడీ షీటర్-గుండాలు?!**
ఆ భూమివాదంలో ప్రధానంగా రౌడీ షీటర్లు, గుండాల ప్రమేయం ఉన్నట్లు బాధుతులు చెప్పున్నారు.ఎవరైనా అడ్డుకుంటే బట్టలు మార్చుకున్నంతా సులువుగా భర్తలను ఆ మాయ లేడికి వారు బలగం.లబ్ధిదారులను పలుమార్లు హెచ్చరిస్తూ ఇక్కడికి రావద్దని బెదిరించడంతో వారు రెవెన్యూ ,పోలీసు అధికారుల శరణు వేడుకున్నారు.అయినా ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు గానీ,పోలీసులు గానీ స్పందించడం లేదని ఆనాటి బాధితులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న పురపాలకం ఎంతటి అవినీతికి పాల్పడిందొననే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఈ అవినీతి జరగడం గమనార్హం.అ మేరకు అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని లబ్ధిదారులు చెబుతున్నారు.

## శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ అందజేసిన మండల అధ్యక్షుడు



పర్వతగిరి, జనవరి 10, ప్రభాతవార్త
శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ మండల అధ్యక్షుడు చింతకుంట్ల మల్లికార్జున్ అందజేశారు.పర్వతగిరి మండల కేంద్రంలోని రామాలయం గుడి నుండి అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ అక్షింతల వితరణను తూర్పు తండా సర్పంచ్ రవికి, గుగులో తండా సర్పంచ్ మోహన్ సర్పంచ్ వీరితో పాటు మరికొందరికి అక్షింతలు మండల అధ్యక్షుడు చింతకుంట్ల మల్లికార్జున్ అందజేశారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కౌన్సిలర్

పరకాల, జనవరి 10, ప్రభాతవార్త
పారిశుద్ధ్య పనుల పట్ల ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని పరకాల మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ ఒంటెరు చిన్న సారయ్య సిబ్బందికి సూచించారు.బుధవారం ఉదయం మున్సిపల్ పరిధిలో వెలమవాడలో జరిగిన పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్ స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి, పారిశుద్ధ్య సేవకులకు పలు సూచనలు చేశారు.పారిశుద్ధ్య పనుల పట్ల ఎక్కడ నిర్లక్ష్యం చేరదని, వార్డును పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మీకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మినుపాల తిరుపతిరావు, రవీందర్ రావు, జవాన్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రభాతవార్త-కరీంబాద్:
మోక్షారామం, అమ్మ ఒడి, వరల్డ్ పద్మశాలి క్లబ్ సృష్టికర్త, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామా శ్రీనివాస్ పార్థివ దేహానికి తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత శ్రద్ధాంజలి ఘటించారు.స్వర్గీయ రామా శ్రీనివాస్ మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో హఠన్మరణం చెందారు.వరంగల్‌కు చెందిన దివంగత రామా శ్రీనివాస్ పార్థివ దేహాన్ని ఖమ్మం రోడ్‌లోని ఆయనకు చెందిన పాఠశాల ప్రాంగణంలో సందర్శనార్థం ఉంచారు.కాగా రామా శ్రీనివాస్ పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి వేముల సదానందం నేత శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.స్వర్గీయ రామా శ్రీనివాస్ మరణం పద్మశాలి సమాజానికి తీరనిలోటు అని వేముల ఆవేదన వ్యక్తం చేశారు.



# పదోన్నతికి టెట్ అవసరమా..?

**ఆందోళనలో ఉపాధ్యాయులు**

**సీనియర్లకు టెట్ నిబంధనల తొలగించాలి**

**టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ.సర్వర్ అహ్మద్**

ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలంటే టెట్ పాస్ అయి ఉండాలనే నిబంధన ఉపాధ్యాయ లోకంలో ఆందోళన రేకెత్తిస్తుంది. ప్రధానంగా సీనియర్ టీచర్ల ఈ నిబంధనతో తీవ్ర ఆవేదం చెందుతున్నారు. ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలంటే టీచర్ ఎలిజిబుల్ టెస్ట్ పాసై ఉండాలనే నిబంధనను ఎన్‌సీఈఆర్‌టి నిర్దేశించడం జరిగింది. గతంలో డీఎస్సీ నిర్వహణ సమయంలో గాని, ప్రమోషన్ల సమయంలో గాని ఈ విషయం ను పట్టించుకోలేదు. ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇద్దామన్న సమయంలో టెట్ అర్హత ఉంటేనే పదోన్నతులకు అర్హులని అనడంతో సీనియర్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానోపాధ్యాయుల బదిలీలు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతి బదిలీలు అయ్యాయి. ఈ క్రమంలో కొన్ని పరిణామాల మధ్య అక్టోబర్‌లో ఎస్జీటీల బదిలీల ప్రక్రియ నిలిచిపోయింది. మరోవైపు టెట్ ఉన్న వారికే పదోన్నతులు కల్పించి ప్రక్రియ నిలిచిపోవడం, మరోవైపు టెట్ ఉన్న వారికే పదోన్నతులు కల్పించాలని పలువురు ఉపాధ్యాయులు ఆగస్టులో హైకోర్టును ఆశ్రయించారు. పదోన్నతి పొందెందుకు టెట్ తప్పనిసరి అని సెప్టెంబర్ లో హైకోర్టు మధ్యంతర తీర్పు ఉత్తర్వులతో ప్రక్రియ నిలిచిపోయింది. వాస్తవానికి 1996 నుండి 2008 వరకు ఐదు సార్లు నిర్వహించిన డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఉన్నవారిలో అత్యధిక మందికి టెట్ అర్హత లేదు. దీనితో చాలామంది ఉపాధ్యాయుల పదోన్నతి ప్రశ్నార్థకంగా మారింది. ఒక్కో టీచర్ గత 25 ఏళ్ల సర్వీసు ఉన్నప్పటికీ ప్రమోషన్‌కు నోచుకోలేదు. పదోన్నతులు ఇస్తామని ప్రభుత్వం ముందుకు రావడంతో టెట్ అర్హత శాపంగా మారింది. 25 ఏళ్ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించడం కష్టతరంగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2008 లో టెట్ పరీక్ష తొలిసారి నిర్వహించారని ఆ తర్వాత ఉద్యోగం పొందిన వారికి వర్తించేలా మార్పులు చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. 1996 లో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ డీఎస్సీలో ఉద్యోగం పొందిన సీనియర్ టీచర్లు ప్రస్తుతం ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించడం కష్టతరం అవుతుందని సీనియర్ టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ఆందోళనలో ఉన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని సిఎం పేర్కొనడం హర్షణీయమని అయినా టెట్‌ను తొలగించాలని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.



### ప్రభుత్వం పునరాలోచించాలి టెట్‌ను రద్దు చేయాలి

**టిటియు జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ. సర్వర్ అహ్మద్**

ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : పదోన్నతుల విషయంలో టెట్ అర్హతను ఉపసంహరించాలని తెలంగాణ టీచర్స్ యునియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండీ. సర్వర్ అహ్మద్ ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ అమలు చేసిన నాటి నుండి కాకుండా మధ్యలో ఇలాంటి నిబంధనలు తీసుకురావడం సరికాదని ఆయన పేర్కొన్నారు. 25 ఏళ్ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు చివరి దశలో నైనా ప్రమోషన్ వస్తుందని ఆశిస్తున్న సమయంలో వారికి టెట్ గుదిబండగా మారిందని ఆయన తెలిపారు.



### నిబంధనలు సవరిస్తేనే ఉపాధ్యాయులకు మేలు

**టిటియు జిల్లా ప్రధానకార్యదర్శి కోరగట్ల రవీందర్**

ప్రమోషన్లలో నిబంధనలు సవరించాలని టిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2009 డీఎస్సీ తర్వాత ఉద్యోగం పొందిన వారికి మాత్రమే టెట్ ఉత్తీర్ణత అమలు చేయాలని ఆయన కోరారు. మిగతా ఉపాధ్యాయులకు కూడా తప్పనిసరి అయితేనే పదోన్నతుల కోసం ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక టెట్ నిర్వహించాలని

# టీఎన్జీవోస్ ములుగు జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడిగా పోలు రాజు**

**కార్యదర్శిగా మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షుడిగా ఆర్. రాజేశ్వర్ రావు, కోశాధికారి లాలు నాయక్, వైస్ ప్రెసిడెంట్‌లుగా కుమార స్వామి రమాదేవి, శ్రీధర్ రావు, జాయింట్ సెక్రటరీ పి.శ్రీవాణి**

**నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు జగదీశ్వర్**







ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : టీఎన్జీవోస్ ములుగు జిల్లా కమిటీ నూతన కమిటీ ఎన్నికల ములుగు జిల్లా ఎన్నికల నియామక అధికారి కస్తూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎంపిక బుధవారం హైదరాబాద్‌లోని నాంపెల్లి టీఎన్జీవోస్ భవన్‌లో ఏకగ్రీవంగా జరిగింది. నూతనంగా ఎంపికైనా కమిటీకి టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ నియామక పత్రాలు అందజేశారు. ఎన్నికల నియమావళి ప్రకారాం జరిగిన కమిటీ ఎన్నికలో టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా పోలు రాజు, కార్యదర్శిగా మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షుడిగా ఆర్. రాజేశ్వర్ రావు, కోశాధికారిగా లాల్ నాయక్, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఏ.కుమార స్వామి, పి.మహేందర్, జి.రమాదేవి (మహిళా వైస్ ప్రెసిడెంట్), జాయింట్ సెక్రట రీలుగా బి. శ్రీధర్ రావు, పి.భూపాల్ రెడ్డి, కె.సరిత (మహిళా జాయింట్ సెక్రటరీ), పబ్లిసిటీ సెక్రటరీలు ఎం.కృష్ణ, శంకర్, మహిళా ఆర్గన ైజింగ్ సెక్రటరీ పి.శ్రీవాణి స్పోర్ట్ సెక్రటరీ కె. ఉదయ్ కుమార్, కల్చ రల్ సెక్రటరీ హరీష్, ఆఫీస్ సెక్రటరీ మీర్జా, ఈసీ మెంబర్‌లుగా బి.సతీష్ కుమార్, ఎం.వర్ల లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్ర మంలో ములుగు యూనిట్ అధ్యక్షులు యుగె ందర్ రెడ్డి, ములుగు యూనిట్ కార్యదర్శి ప్రదీ ప్, గోవిందరావుపేట యూనిట్ అధ్యక్షులు పాయం కిశోర్, వెంకటాపురం యూనిట్ అధ్య క్షులు చీకటి వేణు, ఏటూరునాగారం యూనిట్ కార్యదర్శి బి. అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.

## సమగ్రశిక్షా ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

**ప్రతి గ్రామపంచాయతీలో ఒక పాఠశాల ఉండాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం**

**ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్**

**ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి ఏళ్ల మధుసూదన్**





ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లిం చాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధు సూదన్‌లు ప్రభుత్వాన్ని కోరారు. డీఈఓ కార్యా లయం సిబ్బంది, ఎమ్మార్సీ సిబ్బంది, కేజీబీవి లో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులకు గత రెండు నెలల వేతనాలు ఇప్పటి వరకు విడుదల చేయకపోవడంతో ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక పాఠశాల ఏర్పాటు అనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత 10 ఏళ్లుగా విద్యా విషయక అంశాలపై కనీసం సమీక్ష చేయకుండా విద్యా వ్యవస్థను పట్టించుకోకుండా ఉన్న తరుణంలో ప్రస్తుత ప్రభుత్వం విద్యా వ్యవస్థపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా నిర్వహించి ప్రతి గ్రామ పంచాయతీలో ఒక పాఠశాల ఉండాలనే నిర్ణయం సరైందేనని వారు పేర్కొన్నారు.

# ములుగు వార్త

## రామంజపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు

**మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన**

**రామంజపూర్ ఉపసర్పంచ్ బొద్దుల రాజీరు**

**రామంజపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కట్ల రాజు**



వెంకటాపూర్, జనవరి 10, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గ్రామంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దన సరి అనసూయ సీతక్క ఇచ్చిన నిధులతో సీసీ రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. మంత్రి సీతక్క ఇచ్చిన నిధులతో బొడ్రాయి నుండి రామాలయం దేవాలయం వరకు సీసీ రోడ్డు వేసి ప్రజల కు, భక్తులకు సౌకర్యం కలిగించారు. గ్రామ సర్పంచ్ బొద్దుల రాజీరు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజులు పనులను చేపట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామా భివృద్ధికి తోడ్పడుతున్న మంత్రి డా. సీతక్కకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకై కృషి చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి**

ఏటూర్‌నాగారం, జనవరి 10, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నిల్లో బీజేపీ పార్టీ గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు గండేపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలు నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిగా చూడాలని ఎదురు చూస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కళ్లపల్లి దేవేందర్‌రావు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాషా, జిల్లా నాయకులు వెంకట రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వావిలాల జనార్దన్, మండల ఉపాధ్యక్షులు కర్నె పంపత్, బిజెవైఎం మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ నూతన కార్యవర్గ ఎన్నిక



గంగారం, జనవరి 10, ప్రభాతవార్త తుడుందెబ్బ గంగారం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా సువర్ణపాక వెంకటరత్నం, ఉపాధ్యక్షులుగా పొడుగు సురేష్, ఈసం నరేష్, ప్రధాన కార్యదర్శిగా పెనక వెంకన్న, సహాయ కార్యదర్శులుగా సుంచ శ్రీనివాస్, ధనసరి సునిల్, కోశాధికారిగా బుర్క భరత్, సాంస్కృతిక కార్యదర్శిగా సోలం సంతోష్, ప్రచార కార్యదర్శిగా పెన ఆనంద్, జిల్లా కమిటీ ప్రతినిధులుగా ఈసం నాగేశ్వర్‌రావు, జోగ రాహుల్, కుంజ సారయ్య, సభ్యులుగా క్రిష్ణయ్య, క్రాంతికుమార్, సురేష్, మహేష్, వెంకటస్వామి, నరేందర్, సుధాకర్, పూర్ణచందర్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియ తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాము ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.

## వేణుగోపాలస్వామి దేవాలయానికి మైక్‌సెట్ బహూకరణ

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 (ప్రభాతవార్త)

మండలంలోని బూరుగడ్డ లో ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయానికి రాజమండ్రికి చెందిన లాట్టాల వెంకటఫణి, మారుతి, రాకేష్‌శర్మ, లక్ష్మీలీలాభార్గవి దంపతులు రూ.50వేలు విలువ చేసే హొజా కంపెనీ మైక్‌సెట్ ఆంప్లిఫైర్‌తోపాటు 10 స్పీకర్లు అలాగే నేరేడుచర్లకు చెందిన బసవ కోటేశ్వరరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, ఫత్తేపురంకు చెందిన అల్లుబెల్లి భాస్కర్‌రెడ్డి, ఎల్లాపురంకు చెందిన దొంతిరెడ్డి నరేందర్‌రెడ్డిలు మరో రూ.12వేలు విలువ చేసే 4 మైక్‌బాక్స్‌లు బుధవారం దేవాలయ ఈవో లక్ష్మణ్‌రావుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో కోటి దీపోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలోని వేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం హనుమాచాలీసా పారాయణం, కోటిదీపోత్సవం వైభవంగా కన్నులపండువగా జరిపారు. ఆలయంలో ప్రాతఃకాలార్చన, తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి మండపంలో అర్చకులు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108మంది మహిళలు 21సార్లు హనుమాన్ చాలీసా పారాయణము భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూలు, పండ్లతో ప్రత్యేక అర్చనలు చేశారు. అలాగే వందలాది మంది మహిళలు అందరు కలిసి కోటి దీపోత్సవం కార్యక్రమం జరిపారు. ఉభయ దేవేరులైన రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామిని పల్లకీలో అలంకరించి దేవాలయం ప్రదక్షణ చేశారు. నాదస్వర కీర్తనలు, భక్తుల జయజయ ధ్వానాలతో దేవాలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు



నరగిరినాథుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, భాస్కరాచార్యులు, ఈవో కొండారెడ్డి, వంకాయల పద్మ, గరిణె భారతమ్మ, తమ్మన సుజాత, గుండా రమేష్, కామిశెట్టి నందయ్య, పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటును నమోదు చేసుకోవాలి

కొండమల్లేపల్లి 10 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు కూడా త్వరలో ఖాళీ కానున్నాయని ఈ నేపథ్యంలో ఈ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించిందని ఇటీవలే ఓటరు జాబితా షెడ్యూల్‌ను విడుదల చేసిందని ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని పట్టభద్రులందరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి ఓటర్ల నమోదు తప్పనిసరి అని గతంలో గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్నవారు సైతం మరోసారి నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారికే ఓటు హక్కును కల్పించినట్లు స్పష్టమైన మార్గదర్శకాలను ఎన్నికల సంఘం జారీ చేసిందని ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన పట్టభద్రులు మరోసారి ఓటు నమోదు తప్పనిసరి అని అన్నారు. ఓటు హక్కు నమోదుకు అర్హతలు వయస్సు 18 ఏళ్ల నిండి ఉండాలని నవంబర్ 1-2023 నాటికి



గ్రాడ్యుయేట్ పూర్తి చేసి 3 సంవత్సరాలు పూర్తయి ఉండాలని ఏదైనా డిగ్రీ, ఎంబిబిఎస్, బిటెక్, బీఈ వంటి డిగ్రీలు చదివిన వారు అర్హులు అని ఇంటర్ తదుపరి మూడు సంవత్సరాల డిప్లమా చదివిన వారు కూడా గ్రాడ్యుయేట్ ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటు హక్కును నమోదుకు కావాల్సిన సర్టిఫికెట్లు ఓటర్ ఐడి కార్డు, ఎపిక్ నెంబర్, ఓటర్ ఐడి కార్డు పోలింగ్ బూత్ నెంబర్, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ నివాస ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉంటుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన అర్హులైన పట్టభద్రులు ఆన్‌లైన్‌లో తమ ఓటు హక్కును కోరుతూ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు పట్టభద్రులు ఎన్నికల సంఘం అప్లికేషన్లు అడిగిన వివరాలను పూర్తి చేసిన తర్వాత గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి మండలాల్లో సంబంధిత అధికారికి లేదా తహసీల్దార్‌లకు దరఖాస్తు ఫారంను అందజేయవచ్చని వారు పేర్కొన్నారు.

## ఉత్త ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహూకరణ

కొండమల్లేపల్లి 10 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సమగ్ర అవగాహన పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో సమగ్ర అవగాహన పరీక్షలు నిర్వహించారు. క్విజ్ పోటీలను ఆసక్తితో అవధానంతో తిలకించి విని ఈ సందర్భాన్ని పురస్కరించుకోని నిర్వహించిన పోటీ పరీక్షలలో గుమ్మడవల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి స్పందన, పవన్, నితిన్, శ్రీహర్ష, జస్వంత్, మధు, మహియా, వేణుగోపాల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు



అభినందనలు నగదు బహుమానం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీపతిరావు, ఏబినైజర్ లక్ష్మయ్య, నాగేంద్రమ్మ, కొర్ర లోక్యనాయక్, సముద్రాల సీనయ్య, జగదీష్, దేవకుమార్, అశోక్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, చంద్రయ్య, నరసింహ, అశోక్‌కుమార్, నరసింహాచారి, సరస్వతి, మంజుల, సైదానాయక్, సంపత్‌కుమార్, దయాకర్, సీతారాం, శ్రీనయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పత్తి రైతులను మోసం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

శాలిగౌరారం 10 (ప్రభాతవార్త)

దళారులతో కుమ్మక్కై పత్తి రైతులను నిండా ముంచుతున్న సిసిఐ అధికారులపై చర్యలు తీసుకోవాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యంపల్ల పురుషోత్తంరెడ్డి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండలంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న సిసిఐ కేంద్రంలోకి పత్తిని అమ్మేందుకు వచ్చిన రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పత్తి మంచిగా లేదు అనే సాకుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోల తరుగు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో శాసనసభ్యులుగా ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చొరవ చూపి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## కబడ్డీ జట్ల ఎంపిక

### రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు పేరు తేవాలి



హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 (ప్రభాతవార్త)

సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఈనెల 11నుంచి 14వ తేది వరకు జరిగే 49వ జాతీయ జూనియర్ రాష్ట్రస్థాయి జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొనే జట్లను ఎంపిక చేసినట్లుజిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ రామచంద్రగౌడ్, కార్యదర్శి నామా నర్సింహారావు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం రాష్ట్ర స్థాయిలో పాల్గొనే బాల బాలికల జట్ల క్రీడాకారులను ఎంపిక చేసి ముందస్తుగా రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు. బాలుర జట్టుకు కోచ్‌గా వెంకటరెడ్డి, మేనేజర్‌గా మస్తాన్, బాలికల జట్టు కోచ్‌గా కస్తాల సునీల్‌కుమార్, మేనేజర్‌గా జయమ్మ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారుడు దేవరం రవీందర్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యుడు పాల్గొన్నారు.

## ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలు



హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ శ్రీలక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సు ప్రభాతసేవ, ఆరాధన, మంజలి ఉత్సవంలో భాగంగా గోదా అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలు, సేవాకాలం, 24వ పాశురపఠనం నిర్వహించారు. అలాగే ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాదాల వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎంపి లక్ష్మణ్‌రావు, చైర్మన్ గుండు సైదులు, అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ముదుంబై శ్రీకాం తాచార్యులు, వేదాంతం శ్రీచక్రధరాచార్యులు, చిమట సోమలింగం, గువ్వల నరేష్, చిమట సోమలింగం, గుమి మ్మత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, రమేష్, మహిళ భక్తులు తదితరులు

# రోడ్డు మధ్యలో ప్లెక్సీబోర్డు

**-పట్టించుకోని అధికారులు**
**-ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

*మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త*

మహబూబాబాద్‌లో గత కొన్ని రోజుల క్రితం గత ప్రభుత్వ హయాంలో రోడ్డు ఇరుకుగా ఉందని రోడ్డు వెడెల్పు కార్యక్రమాన్ని చేపట్టి పలు ఖరీదైన ఇండ్లను సెట్‌బ్యాక్ చేయించారు. అయితే మాజీ ఎమ్మెల్యే మహబూ బాబాద్ జిల్లా ఏర్పడిన తర్వాత పెరుగుతున్న రద్దీను దృష్టిలో ఉంచుకొని రోడ్లు వెడుల్పుగా ఉంటే వాహనదారులకు గాని, ప్రజలకు గాని సౌకర్య వంతంగా ఉంటుందని రోడ్ల వెడెల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే తన



పెరుతో ఉన్న ప్లెక్సీని పెట్టడం కోసం రోడ్డు మధ్య వరకు ఇనుప రాడ్డులతో బోర్డును ఏర్పాటు చేశారు. ఇప్పుడు తన బోర్డును నడిరోడ్డుకు అనుకొని పెటట్డంతో ప్రజలకు ఏ ఆటంకం కలుగట్లేదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మున్సిపాలిటి అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారని స్థానికులు చర్చించు కుంటున్నారు. అక్కడ రిక్షా అడ్డ ఉండడంతో రిక్షాలు ఆపుకో వడానికి ఇబ్బంది కలుగుతుందని వాహ నాలు కూడా ఆ రోడ్డుపై నుండి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని వారు వాపో తున్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి అభివృద్ధి అంటూ రోడ్డు వెడెల్పు చేశారని కాని తన ప్రచారం కొరకు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ బోర్డులు ఏర్పాటు చేసుకోవడమేనా అభివృద్ధి అంటూ ప్రజలు తీవ్రంగా విమర్శి స్తున్నారు.

**-మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి వివరణ:**

ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కొరగా అక్కడ బోర్డుకు మేమే పర్మిషన్ ఇవ్వలేదని మా దృష్టికి ఈ విషయం ఇంతవరకు రాలేదన్నారు. వెంటనే పరిశీలించి అట్టి బోర్డును తొలగిస్తామని తెలిపారు.

# మోడల్‌స్కూల్లో ధరఖాస్తులకు ఆహ్వానం

*మరిపెడ,జనవరి10,ప్రభాతవార్త*

తెలంగాణ మోడల్ స్కూల్లో 6నుండి10వ తరగతి వరకు చువుకొనుటకు ప్రవేశాలకు ఈ నెల 12 నుండి ఫిబ్రవరి 22వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ ఎలియట్ ప్రేమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతికి 100సీట్లు, 7నుండి 10వ తరగతి వరకు ఖాళీలను అనుసరించి భర్తీ చేస్తామని తెలిపారు. హాల్‌టికెట్‌లను ఏప్రిల్ 1 నుండి డౌన్‌లోడ్ చేసుకొని ఏప్రిల్ 7న పరీక్ష వ్రాయవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్విని యోగం చేసు కోవాలని కోరారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

# కలెక్టర్‌ను కలసిన పిఆర్‌టియు బాధ్యులు

*మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త*



పిఆర్‌టియు టిఎస్ మహబూబాబాద్‌శాఖ ఆధ్వర్యంలో శాఖ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డిల సమక్షంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు బి.గీత, మురళిధర్, స్వామి, ఉమాదేవి, శ్యామలదేవి, కనకయ్య, హల్యానాయక్, వెంకన్న, కల్లెం వెంకట్‌రెడ్డి, రామోజినాయక్, శంకర్, సుజాత, చిట్టిబాటు, శేఖర్, అశోక్, రమాదేవి, వెంకన్న, సునిత, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల, జనవరి 10, ప్రభాతవార్త*

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో పట్ట భద్రుల ఓటర్ నమోదుపై కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే నెల 6 వరకు ఓటర్ జాబితాలో పేర్ల నమోదు ఉంటుం దన్నారు. నియోజకవర్గంళలో పట్టభద్రుల ఓటర్లను గుర్తించి నమోదు చేసే ప్రక్రియపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించా లన్నారు. నియోజ కవర్గంలో అధిక ఓట్లు ఉన్నాయని, పూర్తిగా కాంగ్రెస్ వైపే పట్టభద్రులు ఉన్నారన్నారు.

**ప్రతిపక్షాలు భయపడాలి...**

పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వచ్చే మెజార్టీ చూసి ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా భయపడే విధంగా తీర్పును తీసుకువద్దామని తీన్మార్ మల్లన్న కోరారు. ఓటరు లిస్టులో పేర్లు నమోదు అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఓటు నమోదు చేయించ డంతో పాటు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. పట్టభద్రుల ఓట్లు చాలా కీలక మన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వాళ్లు గమనిస్త న్నారని, కాంగ్రెస్ పార్టీపై ప్రత్యేక ఆధారా భిమానాలు వాళ్లకు ఉన్నాయన్నారు. ప్రతి ఓటు ఎంతో కీలకంగా భావించి మెజార్టీ వచ్చే విధంగా చూడాలన్నారు. పట్టభద్రుల ఎన్నికల వాతావరణం వస్తోందని ఈ విషయం ప్రతి ఒక్కరం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గెలవడం శాయమని, మెజార్టీని చూసి ప్రతిపక్షాలు భయపడే విధంగా తీసుకుని వద్దామన్నారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఎంఎ పీలు, జడ్పిటిసిలు, ఆయా గ్రామల సర్పంచులు, ఎంపి టిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన జిల్లా ఎస్పి

*మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త*



ఇటీవల మహబూ బాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీక రించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను బుధ వారం జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్‌జిపాటిల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జనవరి 10, ప్రభాతవార్త*

క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని భూపాపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని రేపాక గ్రామంలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలను భూపాలపల్లి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. యువకులతో కలిసి ఎమ్మెల్యే క్రికెట్ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు స్నేహభావాన్ని పెంపొది స్తాయన్నారు. రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా యువత ఆటలో మంచి నైపుణ్యాన్ని కనబరచాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పొనుగంటి తిరుపతి, కాంగ్రెస్ సీనీయర్ నాయకులు గుటోజు కిష్టయ్య, పున్నం రవి, పట్టేం శంకర్, బోజ్జం రవి, ములకనూరి భిక్షపతి, కోలేపాక సాంభయ్య,



క్యాతం సదయ్య, నాంసాని రాంబాబు, యూత్ నాయకులు గుర్రం రమేష్, బండి రమేష్, గుర్రం జానీ, పోనగంటి రాజు, ఎడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

**-సిబ్బందితో రాళ్లను తొలగించి వేస్తున్న తహసీల్దార్**

*ప్రభాతవార్త-వరంగల్ ప్రతినిధి:*



అక్రమ వెంచర్లకు అడ్డాగా నెక్కొండ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన వెంచర్లపై వార్త పత్రిక కథనం ప్రచురించింది. అందుకు స్పందించిన తహసీల్దార్ రాజ్‌కుమార్ బుధవారం వెంచర్ చేసిన స్థలానికి వెళ్లి అక్రమంగా వేసి హద్దులను తొలగించారు. వెంచర్ చేపట్టిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇది ఇలా ఉండగా మండల కేంద్రంలో మరో వెంచర్ కూడా ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టారు. దీనిపై పూర్తి వివరాలతో త్వరలో మరో కథనం వార్త దిన పత్రికలో ప్రచురితమవ్వనుంది.

# జాతర ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్‌లో అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరకు వచ్చే ఏ ఒక్క భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదికారులు బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి మోడల్‌గా జాతర ఉండాలన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయా లన్నారు. జాతరకు లక్షలాది మందిభక్తులు దర్శనం కోసం వస్తారు కనుక అందుకు అనుగుణంగా అన్ని శాఖాల అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. జాతర సమయంలో పారిశుద్ధ్య నిర్వహణ భక్తులకు తాగునీరు, స్నానాల కోసం నీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫీక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లను పూర్తిచేయాలన్నారు. జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. కనుక అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ




బస్సుల సౌకర్యాన్ని పెంచాలన్నారు. జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, చెత్తాచెదారం త్వరితగతిన ట్రాక్టర్ల ద్వారా తరలించే విధంగ ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో ప్లాస్టిక్ వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరకు అన్ని శాఖాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల 18వ తేదీన నాటికీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, డీసీపీ రవీందర్, పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, దేవాదాయ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అగ్నిమాపక, ఆర్ అండ్ బి, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై కండ్లు తెరిచిన అధికారులు

### ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపునకు తొలి అడుగు జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగరంలో రహదారులన్నీ చిరు వ్యాపారులు నెట్టుడు బండ్లు, టిఫిన్ సెంటర్లు ఇంకా అనేక చిరు వ్యాపారులు తమ జీవన ఉపాధి కోసమై రోడ్లకు ఇరువైపులా వాహనదారులకు, పాదాచారులకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ దాదాపు రోడ్లను సగంపైబడి ఆక్ర మించేశారు. ఎంతోకాలంగా ఎన్ని ఫిర్యాదులు అందినప్పటికీ స్పందించన అధి కారులు ప్రస్తుత బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సమన్వయ పరిచి కలిసి కట్టుగా సమస్యలు పరిష్కరించ వచ్చని చెబుతూనే వివిధ విభాగాల అధికారులతో సమావేశాలు నిర్వహించి నిబంధనలను అతిక్రమించే వారిపై అలాగే



ప్రజలకు ఇబ్బందులు కలిగించే పలు అంశాలపై కొరఢా ఝులిపించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా హన్మకొండ నక్కలగుట్టలోని కాళోజీ జంక్షన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాసానుసారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, పట్టణ ప్రణాళిక, శానిటేషన్ విభాగాల సంయుక్తంగా రోడ్డుకు ఇరు వైపులా ఉన్న ఆక్రమణల తొలగింపు కార్య క్రమం బుధవారం చేపట్టారు. ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా బాటసారుల సౌకర్యార్థం ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని ఏర్పాటు చేసుకుని నిర్మాణాలైన హోర్డింగ్స్, స్టెయిర్‌కేసులు, ఫ్లెక్సీలు, బోర్డులు, స్టాండ్లు, నామ ఫలకాలు, డబ్బాలను తొలగించడం జరి గింది. అంతేకాకుండా అన్యాయంగా రహదారిని అక్ర మించుకుని ట్రాఫిక్, బాటసారులకు ఇబ్బం దులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, ఏసిపి ఖలీల్, ట్రాఫిక్ ఏసిపి బోజరాజు, సిఐ షుకూర్, డిఆర్ఎఫ్ పట్టణ ప్రణాళిక సిబ్బంది



తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి :



సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డ్రగ్స్ నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణకు అవగాహన కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు.మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన నిఘాను ఉంయాలన్నారు.మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్, టీఎస్ న్యాబ్, ఎక్సైజ్, ఇతర శాఖల అదికారులు సమన్వయంతో అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మత్తు పదార్థాలు అమ్మకాలపై నిఘాను పెంచాలన్నారు.ఈ సమావేశంలో జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులు చర్చించారు.ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఎ.బారి, డీఈవో అబ్దుల్ హై, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టీఎస్ న్యాబ్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు తమ ఓటు నమోదు చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి :



జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు.వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లా పట్టభద్రులు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ దిశగా రాజకీయ పార్టీలు నాయకులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీన కగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24వ తేదీన, అదేవిదంగా ఫిబ్రవరి 24 నుండి మార్చి 14 వరకు అభ్యంతరాలు స్వీకరణ ఉంటుందన్నారు.అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామన్నారు.ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఓటర్ నమోదు అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలో 2023 నవంబర్ 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు దాటిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.లేదా వెబ్సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చన్నారు.

# సమన్వయంతో పనిచేసి నేరాలను కట్టడి చేద్దాం

మొదటి పేజి తరువాయి :

స్థానిక పోలీసులు,కేంద్రబలగాలు సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించడం మరింత సులభతరం అవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలియజేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి రవాణాతో పాటు వాటి విక్రయాలను నియంత్రించడంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులకు పూర్తి స్థాయి సహాయ సహకారాలను అందించడంలో కృషి చేస్తున్న కాజీపేట, వరంగల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ చెందిన ఇన్స్పెక్టర్ యం.సంజీవరావు, టిఎస్ఆర్ క్రిష్ణలకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇరు విభాగాల పోలీసులు సమన్వయంతో పనిచేస్తూనే నేరగాళ్ల సమాచారాన్ని ఇరువురు పంచుకోవాల్సిన అవసరం ఉందని,భవిష్యత్తులో మరిన్ని నేరాలను నియంత్రించడంలో కలిసి పనిచేద్దామని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి యం.జితేందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ పి.దేవేందర్ పాల్గొన్నారు.






## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల క్యాలండర్

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాద్యా బృందం రూపొందించిన 2024 క్యాలండర్‌ను బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోదన కొనసా గిస్తున్నా రని అన్నారు. విద్యార్థుల ఫోటోలతో ముద్రించిన క్యాలెండర్‌ను చూసి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభి నందించారు.రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.తన సహాయసహకారాలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాడాఇ తిరుపతి రెడ్డి,పాఠశాల ఇంచార్జ ప్రధానో పాధ్యాయులు పోలంపల్లి విజేందర్, ఉపాధ్యాయులు శ్రీదేవి,సిడిపిఓ భాగ్య లక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ రోజారాణి,అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం

నడికూడ,ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా నడి కూడ మండలంలోని చర్లపల్లి, వరికోల్ గ్రామాల్లో క్రికెట్ టోర్న మెంట్స్ ప్రారంభ మయ్యాయి. మండలంలోని వరికోల్ గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం కాగా ముఖ్య అతిదిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు,వరంగల్ పార్లమెంట్ కంటెస్టెడ్ ఎంపి దొమ్మటి సాంబయ్య పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో రాణించా లన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

### చర్లపల్లిలో గ్రామంలో

మండలంలోని చర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా గ్రామ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి పాల్గొని ప్రారంబి ంచారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బొల్లారం అనిల్ కుమార్, శనిగరపు మహిపాల్, గంగారం శంకర్, క్రీడాకారులు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.


## అభయ హస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి

### జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ప్రజా పాలనలో భాగంగా స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ బుధవారం సాయంత్రానికి పూర్తి చేయడం జరిగిందని జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్‌లో డిసెంబర్ 28నుంచి జనవరి 6 తేదీ వరకు స్వీకరించిన 2,82,820 దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఈ నెల 6 నుంచి నిర్వి రామంగా రాత్రింబవళ్లు సుమారు 600 మంది డాటా ఎంట్రి ఆపరేటర్లతో ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈనెల 6న తేదీతో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసినందున దరఖాస్తుల స్వీకరించ బడవని ఆయన స్పష్టం చేశారు. కంప్యూటర్‌లో ఆన్‌లైన్ నమోదు చేసిన దరఖాస్తులను బల్దియా కార్యాలయంలోని నలుగురు సూపరిటెండెంట్‌లను ఒక్కొక్క సూరిటెండ్ 16 డివిజన్లకు సంబం ధించిన దరఖాస్తులు సేకరించి భద్రపరచాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## జనగామ వార్త



## శ్రీరామయజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న పెద్ది

*దేవరుప్పుల, జనవరి 10 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ భక్తులు గోరోజు శ్రీనివాస్, కొంగ సతీష్, మారేపల్లి మురళి, పులిపంపుల సురేష్, గోరోజు వీరబ్రహ్మం, అజయ్, ప్రశాంత్ తదితరులు హనుమాన్ మాలధారణ 41రోజులు ధరించి నేటితో పూర్తవుతున్న సందర్భంగా ఆలయం ఆవరణలో శ్రీరామ యజ్ఞం, మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా హనుమాన్ భక్తులు మర్యాదపూర్వకంగా వారిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఓడపల్లి అంజయ్య, మాసంపల్లి మహేందర్, పులిపంపుల చెన్నయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, యూత్‌నాయకులు చింత శ్రీకాంత్, కొంగరి ఉమేష్, జిలుక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ ఔట్‌గేట్ ఆటోయూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*జనగామ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్‌టీసీ ఔట్‌గేట్ ఆటో యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులను బుధవారం ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా బల్దే శ్రీశైలం, అధ్యక్షులుగా నోముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మంగ రామ్‌చందర్, కార్యదర్శిగా మజ్జిగ నరసింహ, సహాయ కార్యదర్శిగా కాసం శ్రావణ్, కోశాధికారిగా మరాటి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

## వీధి కుక్కల దాడిలో 30గొర్రెలు మృతి

*పాలకుర్తి, జనవరి 10 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రం టెంపుల్ కాలనీకి చెందిన రైతు వీధి కుక్కల దాడిలో 30గొర్రెల మృతిచెందగా ఉపాధి కోల్పోయామని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు. పది గొర్రెలు భయంతో పారిపోయినట్లు, మూడులక్షలు నష్టం వాటిల్లిందని రైతు కుటుంబీకులు కన్నీరు పెట్టుకున్నారు. గొర్రెల పెంపకంతోనే ముగ్గురు ఆడపిల్లలను ఒక కొడుకును పోషించుకుంటున్నామని, ఇప్పుడు గొర్రెలు చనిపోవడంతో ఉన్న ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డామని, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు.



## ఘనంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం

*పాలకుర్తి, జనవరి 10 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*రఘునాథపల్లి, జనవరి 10 ప్రభాతవార్త :*



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన ఎంజెటీవీ విలేకరి యాకస్వామి ఇటీవల మృతిచెందగా ఆయన మరణవార్త తెలుసుకున్న కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య బుధవారం వెల్ది గ్రామంలో గల యాకస్వామి నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు కడియం యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

*తరిగొప్పుల, జనవరి 10 ప్రభాతవార్త :*



వ్యక్తిగత దూషణలతో మనస్థాపం చెంది పురుగుల మందుతాగి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి మండలకేంద్రంలోని కనీలకుంట్లలో చోటుచేసుకుంది. ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కలకుంట్ల నర్సయ్య(56) అనే వ్యక్తి ఈనెల 7న గ్రామంలో జరిగిన శుభకార్యానికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన తుపాకుల సాంబరాజు, శ్రీకాంత్ అన్నదమ్ములు తమ తండ్రి అనారోగ్యానికి నర్సయ్యే కారణమంటూ దూషించారు. దీంతో మనస్థాపానికి గురైన నర్సయ్య మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలి

**-మాల మహానాడు దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్‌తో మాల మహానాడు, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ.. భద్రాచల పట్టణంలో నిరుపేద కుటుంబాలు అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో ఉంటూ జీవనానికి కూడా సాగిస్తున్నారని, గత ప్రభుత్వం నిరుపేదలకు తమ సొంత ఇంటి కల నెరవేరలేదని, ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి వారికి సొంత ఇంటి స్థలం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు, దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్, పాల్గొన్నారు.

## త్రివేణి స్కూల్‌లో కైట్ మేకింగ్

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త ::*



భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు గల త్రివేణి కిడ్స్ క్యాంపస్ నందు కళాశాల ప్రిన్సిపల్ జంగాల మంజుల ఆధ్వర్యంలో రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కిడ్స్ క్యాంపస్ నందు చిన్నపిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పతంగులు తయారీ, పంతులను ఏ విధంగా ఎగురవేయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. రంగురంగుల పతంగులు తయారు చేయించి ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కానుమిల్లి విమలాదేవి, ఏవో బాబురావు, అకడమిక్ ఇంచార్జ్ సందీప్, క్యాంపస్ ఇంచార్జ్ నరేష్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిణి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవనం రాఘవరెడ్డి,



పాఠశాల అధ్యక్షుడు లక్కోజు విష్ణువర్ధన్‌రావు, పాఠశాల కార్యదర్శి బొల్లు మోహన్‌కృష్ణ, ఓరుగంటి సురేష్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఉత్తమ ముగ్గులు వేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న సభ్యులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోషకులు, హితేషకులు, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## సారభ్యంతర ధృవ పత్రాలు ఇవ్వాలి: టీపీటీఎఫ్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ఉన్నత విద్యాభ్యాసం కొరకు నిరభ్యంతర ధృవ పత్రాలు (ఎన్ఓసీ) ఇవ్వాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బాధిత ఉపాధ్యాయులు సంబంధిత అధికారులను విన్నవించారు. విద్యా కళాశాలలో సీటు రిజర్వ్ చేసుకున్నందున సంబంధిత కళాశాలల యాజమాన్యం వారు సీటు కౌన్సిల్ చేస్తామని చెబుతున్నారని, క్లాసులు త్వరలో ఆరంభం కాబోతున్నందున వెంటనే ఎన్ఓసీ ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. అధికారులు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. వెంటనే ఎన్ఓసీలు ఇవ్వబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బీ.ప్రసాదరావు, ఉపాధ్యాయదర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మద్ది మేడారం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-ఆర్డీవో కృష్ణవేణి



నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త

నల్లబెల్లి మండలంలోని పేరుగాంచిన మద్ది మేడారం జాతరలో అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలని నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి ఆదేశించారు. మండలంలోని నాగరాజు పల్లి శివారులోని మద్ది మేడారం జాతరలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం స్థానిక సర్పంచ్ గోనె శ్రీదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముందుగా జాతర ప్రాంగణానికి చేరుకున్న ఆర్డీవో కృష్ణవేణి సమ్మక్క సారలమ్మలైన వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జాతరకు సంబంధించిన అభివృద్ధి పనులలో స్థానిక రైతులు గ్రామస్తులు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం జాతర ప్రాంగణాన్ని పరిశీలించి సమీప రైతులతో ఆమె మాట్లాడారు. నాగరాజుపల్లి బీటీ రోడ్డు నుండి జాతర వరకు 2 కోట్ల నిధులతో నూతన రోడ్డు మంజూరు అయ్యిందని ఆమె తెలిపారు. ఈ పనులు చేపట్టేందుకు ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతులు సహకరించాలని ఆమె కోరారు. భూములు కోల్పోయిన రైతులకు పలు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఉంటుందని స్థానిక రైతులకు భరోసా కల్పించారు. దీనిని గమనించాలని ఆమె పేర్కొన్నారు. మద్ది మేడారం జాతర సమయం సమీపిస్తున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను చేయాలని ఆమె సూచించారు. సకాలంలో నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వెంకటరామిరెడ్డి, పిఆర్ఈఈ ఇజ్జగిరి, ఐబీడీఈ రవి, డిప్యూటీ డిఎంహెచ్వొ ప్రకాష్, గ్రామీణ సిఐ కిషన్, తాసీల్దార్ రాజేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఎస్సై నైనాల నగేష్, వైద్యాధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, జాతర కమిటీ చైర్మన్ చిట్యాల సీతారామరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తమ సురేష్, ఆలయ పూజారులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణి




చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త

రోటరి క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి విద్యార్థులకు 25 సైకిళ్లు, స్టడీ మెటీరియల్‌ను రోటరి క్లబ్ సభ్యులు మండ వేణు, పి.సుధాకరెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరి క్లబ్ ఆధ్వర్యంలో 25 సైకిళ్లను 31 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ఎం టి.జయ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు లక్ష రూపాయల విలువైన సైకిల్లు, స్టడీ మెటీరియల్‌ను అందజేసి రోటరి క్లబ్ సభ్యుల సేవ నిరతి ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల సంక్షేమం కొరకు రోటరి క్లబ్ సభ్యులు తమ సొంత డబ్బులతో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్, సిహెచ్ మాధవి, జి.సుందర్, కే.మాధవి, టి.మురళి, పీఈటీ రవీందర్, కే.మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, రోటరి క్లబ్ సభ్యులు దూదిపాల రాజిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మోటార్ వెహికల్ చట్ట సవరణ సరికాదు



నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్ట సవరణ చేస్తూ డ్రైవర్లను బాధ్యుడిగా చేస్తూ వేలాది రూపాయాలలో చాలాన్లు కట్టిస్తూ జైలు శిక్షలు ఖరారు చేస్తూ చేసిన చట్టాన్ని వ్యతిరేకిస్తూ గురువారం దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న వాహన డ్రైవర్లు కూడా పాల్గొంటున్నామని తెలియజేస్తూ బుధవారం తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ బస్ డ్రైవర్లు అండ్ క్లీనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘమైన ట్రస్మా డివిజన్ అధ్యక్షుడు పి రమేష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు యువరాజు, డివిజన్ అధ్యక్షుడు గుబల సుధాకర్, ప్రధాన కార్యదర్శి సకినాల రవి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి డ్రైవర్ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వం అనాలోచన నిర్ణయం వల్ల డ్రైవర్లు వీధిన పడే పరిస్థితి ఉందని చట్ట మార్పు చేస్తే డ్రైవర్లకు రక్షణగా ఉండాల్సింది పోయి నష్టం జరిగే విధంగా ఉందని వెంటనే చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని లేదంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, నాగరాజు, సంపత్, కాసిం, కిరణ్, కుమార్ సాగర్, రమేష్, మోహన్, రాజేందర్, కుమారస్వామి, రాజకుమార్, సందీప్, రాజు, వెంకన్న, వినయ్, సురేష్, రహీం, కేదారి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాల విద్యార్థిని చితకబాదిన సంఘటనపై

# ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్‌సివోకి వినతిపత్రం



నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త

గిరిజన గురుకుల కళాశాల విద్యార్థిని చితకబాదిన సంఘటనపై ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్‌సివోకి వినతిపత్రం అందజేశారు. స్వరోస్ ఇంటర్నేషనల్ సీనియర్ రిసోర్స్ పర్సన్ చింతం సదానందం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, ఎంఎస్ఎఫ్ చింతం సిద్ధూ మాట్లాడుతూ మంగళవారం నర్సంపేట పట్టణం లోని ఉన్న ట్రైబల్ వేల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గురుకుల కళాశాలలో పని చేస్తున్న వైస్ ప్రిన్సిపాల్ చితకబాదిన సంఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు నిజ నిర్ధారణ కమిటీ ద్వార విచారణ జరిపి, తరుణంలో గురుకుల కళాశాల విద్యార్థులు విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ బృందం అనుచిత వాఖ్యాలతో పాటు విద్యార్థినీచే కాళ్లు మొక్కించుకున్న సంఘటనపై విచారణ జరిపి సంబంధిత బాధితులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కోరారు. లేని పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్‌సివో కార్యాలయం ముందు ధర్నా చేస్తామని అన్నారు.

# నర్సంపేట వార్త

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి



నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్‌లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఏఐపిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన హాస్టల్స్‌లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉండిపోవడం జరిగిందన్నారు. కనీసం హాస్టల్‌ను పట్టించుకుని అధికారులు లేరని అన్నారు. ఇప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వం స్కూళ్లను మరియు హాస్టల్స్‌ను పట్టించుకోని హాస్టల్స్ స్కూళ్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే హాస్టల్‌లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మెస్ చార్జీలను సోబు బిల్లులను అలాగే స్కాలర్‌షిప్‌లను ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు సాగర్, రాకేష్, అజయ్, వంశీ, సాయి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక



నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికను బుధవారం పద్మశాలి గార్డెన్‌లో నిర్వహించారు. అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా మేరుగు మోహన్ ఎన్నికయ్యాడు. గౌరవ అధ్యక్షులుగా గోడిశాల సదానందం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మహాదేవుని జగదీష్, డివిజన్ కార్యదర్శిగా కే.రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శిగా నల్ల వంశీధర్ రెడ్డి, కోశాధికారిగా పాలసాని రవి, ముఖ్య సలహా దారులుగా బొందలపాటి కిరణ్, ఎర్రబెల్లి విద్యాసాగర్, ఊరటి రాజు, తాళ్లపెల్లి సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సౌదారపు మధు, కార్యవర్గ సభ్యులుగా సోనబోయిన రాజు, సంగినేని ప్రశాంత్, గాండ్ల ప్రదీప్, హింగె రాజు, దొమ్మటి ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మేరుగు మోహన్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎం ప్రసూనలక్ష్మి చేతుల మీదుగా కండక్టర్ జ్యోతికి అవార్డు అందజేత

నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ జ్యోతికి స్థానిక డిపో మేనేజర్ కె.ప్రసూనలక్ష్మి చేతుల మీదుగా బుధవారం అవార్డు ప్రధానం చేశారు. పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు ఆమె అవార్డులను ప్రధానం చేసి ప్రతి ఒకరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ జె.భవానీ, సూపరింటెండెంట్ వెంకటదాస్ రెడ్డి, ఎస్ వి.రెడ్డి, శ్రీనివాస్, రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీకి జాతర ఆహ్వానం

*ఐనవోలు,జనవరి10,ప్రభాతవార్త*



ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీకి జాతర ఆహ్వాన పత్రికను అందించారు.బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి గాంధీభవన్‌లో ఏఐసిసి జనరల్ సెక్రటరీ దీపాదాస్ మున్షీని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఎమ్మెల్యే వెంట హైకోర్టు సీనియర్ న్యాయవాది నిమ్మానిశేఖర్‌రావు,జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు పింగిళి వెంకట్‌రెడ్డి ,సీనియర్ నాయకులు వెంకటరెడ్డి,రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.




## ఐఎన్‌టియుసిలో పలువురి చేరిక

*భూపాలపల్లి, జనవరి10, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనికి చెందిన పలువురు బుధవారం ఐఎన్‌టియుసిలో బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో యూనియన్‌లో చేరారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేటికే 6వ గనికి చెందిన టీబీజీకేఎస్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఒరుగంటి అయిలయ్య ఆధ్వర్యంలో బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య సమక్షంలో రేపాల రమేష్, భువనగిరి రమేష్, పొన్నాల రాజు, ఈదుల సాయిదీపక్, రావుల రంజిత్, దేసి మల్లయ్య, జిమ్మిడి రాజన్న యూనియన్ కండువా కప్పుకొని చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు అశోక్, కొచ్చెర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించాలి

*భూపాలపల్లి, జనవరి10, ప్రభాతవార్త*

పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ విజయం సాధించుటకు పనిచేయాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఎంఎల్‌సి పద్దభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధి గెలుపు కోసం పనిచేయాలన్నారు. పట్టభద్రులను గుర్తించి వారు ఓటింగ్ వేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పలు కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష

*భూపాలపల్లి, జనవరి10, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి ఏరియాలో కొనసాగుతున్న పనుల పురోగతి తదితర అంశాలపై బుధవారం భూపాలపల్లి నియోజక వర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు సమీక్ష నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంకు జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమీక్షలో సిఎస్ఆర్ నిధులు, కాంట్రాక్ట్ పనుల పురోగతి, ఎస్టేట్ విభాగం మరియు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును ఎంఎల్ఏ సమీక్ష చేశారు. అనంతరం ఎంఎల్ఏను సింగరేణి యాజమాన్యం తరపున జీఎం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రవికుమార్, ఏరియా సర్వే ఆఫీసర్ రాజగోపాల్, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ టి రవికుమార్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ వి సాగర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులపై చర్యలు తీసుకోవాలి

*భూపాలపల్లి, జనవరి10, ప్రభాతవార్త*

నిభందనలకు విరుద్దంగా పత్తి, వరి కొనుగోలు చేసే దళారులపై సంబందిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధారం మల్లయ్య బుధవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. పేద రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కొంత మంది దళారులు పెట్టుబడి సాయం పేరుతో ముందస్తుగా డబ్బులు ఇచ్చి వారి పంటలు రాగానే వడ్డీల రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దనార్జనే ధ్యేయంగా నిబందనలు పాటించకుండా రైతుల పొట్టకొడుతున్న దళారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.




## వైద్య సేవలను వినియోగించుకోవాలి

*భూపాలపల్లి, జనవరి10, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని కేకేఎంఎస్ ప్రసాద్ హాస్పటల్‌లో బుధవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ పంపు పక్కన గల హాస్పటల్‌లో గుండె సంబందిత, ఎముకలు, కీళ్లు, మోకాళ్ల నొప్పులకు, కంటి సమస్యలు, గర్భిణీ స్త్రీలకు ప్రముఖ వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ వైద్య శిభిరంలో మెడికేర్ జనరల్ ఆసుపత్రి, కేలంబో మెడికల్ కాలేజి వరంగల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించినట్లు ఆర్గనైజర్ కుసుమ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులు స్పందించాలి

*భూపాలపల్లి, జనవరి10, ప్రభాతవార్త*

ప్రాణాపాయ స్థితిలో ఉన్న సింగరేణి కార్మికుని భార్యకు మెరుగైన వైద్య చికిత్స అందించటం కోసం సింగరేణి అధికారులు స్పందించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి నాయకులు గడిపే చక్రపాణి కోరారు. భూపాలపల్లి ఏరియాలోని వర్క్‌షాపులో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న అనంతరాములు గత డిసెంబర్‌లో రిటైర్డ్ అయ్యాడు. అతని భార్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో భాదపడుతూ సింగరేణి ఆస్పత్రిలో చేర్పగా మీ పేరు తీసివేయటం జరిగిందని చెప్పటంతో దిక్కులేని పరిస్థితులలో వరంగల్‌లోని ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పటం జరిగిందని, ఈ క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నందున సింగరేణి అధికారులు స్పందించాలని కోరారు.

## ట్రక్కులకు స్టిక్కర్లు అంటించిన పోలీసులు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం కరకగూడెం ఎస్ఐ రాజారాం ట్రాక్టర్,ఇతర వాహనాల యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మండల పరిధిలోని ట్రాక్టర్ల ట్రక్కుల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హెవీ వేహికల్స్ వెనుక నుంచి వచ్చే వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా స్టిక్కర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ పాదచారులకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

*అశ్వాపురం,జనవరి10,ప్రభాతవార్త.*



రోడ్డుప్రమాదాలను నివారించే చర్యలలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్‌రాజు ఐపిఎస్ ఆదేశాలతో మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు సూచనలతో బుధవారం అశ్వాపురంలోని బస్టాండ్ ఆవరణలో అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ముందుభాగంలో మరియు ట్రక్కు వెనుకభాగంలో రేడియం స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ట్రాక్టర్ల వెనుకనుండి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అంటించాలని ట్రాక్టరు యజమానులకు సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించేవారిపై కఠినచర్యలు చేపడతామన్నారు. ప్రతి వాహనం దారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రత భాగంలో పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## రాయితీ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు గడువు పొడిగింపు

*అశ్వాపురం,జనవరి10,ప్రభాతవార్త.*



రాయితీ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు సీఐ రవీందర్ తెలిపారు. ముందుగా ఈ నెల 10వ తారీఖువరకు గడువు విధించిన ప్రభుత్వం జనవరి నెలాఖరు వరకు గడువు పొడిగించింది. ద్విచక్ర వాహనాలకు ఆటోలకు 80శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం, ఇతర వాహనాలకు 60శాతం ప్రభుత్వం రాయితీ కల్పించిందని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## యాక్టింగ్ క్లర్క్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయం నందు బుధవారం ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యను మణుగూరు ఏరియా యాక్టింగ్ క్లర్క్ కలిసి తమ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె.రాజ్‌కుమార్, మిర్యాల రంగయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు బి.అయోధ్యచారి, ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేధిక గోడపత్రిక ఆవిష్కరణ



**మరిపెడ,జనవరి10,(ప్రభాతవార్త**

మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించే చెకుముఖి పరీక్ష గోడ పత్రికను మరిపెడ తహశీల్దారు సైదులు, ఎంపిడివో ధన్‌సింగ్‌లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో పరిశీలన, ప్రశ్న, అధ్యయన, హేతుబద్ద ఆలోచనలు, పరిశోధనాశక్తి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడానికి చెకుముకి పరీక్ష నిర్వహించడం హర్షనీయం అన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో జనవరి 19న, మండలస్థాయిలో 27న, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3న, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి9,11తేదీలలో ఈ పోటీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రు, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్, మరిపెడ జనవిజ్ఞానవేధిక అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, చెకుముకి జిల్లా కన్వీనర్ ప్రవీణ్, జీవశాస్త్ర ఆర్పి సునిత, వెంకన్న, సుభాన్, డాక్టర్ రాజు, రామచంద్రయ్య, వెంకన్న, సుధాకర్, సునిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, హరి, సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

------

## సామాన్యులపై చలాన్ల భారం

**-టార్గెట్ పూర్తి చేయడానికి ఎడాపెడా చలాన్‌లు వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

**మహబూబాబాద్‌నెహ్రుసెంటర్, ,(ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహంతో సామాన్యులపై అధికభారం పడుతుంది. రాష్ట్రప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న చలాన్‌లపై రాయితీలు ప్రకటిస్తూ వాహనదారులకు వెసులుబాటు కల్పిస్తుంటే మానుకోటలో కొంతమంది ట్రాఫిక్ పోలీసులు మాత్రం నియమాలకు విరుద్ధంగా కమర్షియల్ సెంటర్ల వద్ద నో పార్కింగ్ బోర్డు లేకున్నా ఎడాపెడా చలాన్లు విధిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 9మంగళవారం రోజున ఇందిరాగాంధీ సెంటర్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రి ముందు పార్క్ చేసి ఉన్న బైక్‌లలో ఒకదానికి మాత్రం నో పార్కింగ్ పేరిట ఫైన్ విధించారు. కాని ఆన్‌లైన్‌లో మాత్రం కేసముద్రం రోడ్‌లోని అంబెద్కర్ కాలనీ వద్ద ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసినట్లు చూపిస్తుంది. ప్రభుత్వం చలాన్లపై విధించిన రాయితీ ఈ నెల 10 గడువు ముగుస్తుండడంతో ఏమైనా చలాన్లు ఉన్నాయా అని చెక్ చేసుకోగా ఈ విషయం బయటపడింది. వాస్తవానికి అక్కడే రాంగ్‌రూట్‌లో ఎలిమెంట్ లేకుండా బైక్‌పై వెళ్తున్న వారికి ఫైన్ విధించలేదు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న బైక్ నెంబరు బదులు



పార్కింగ్ చేసి ఉన్న బైక్‌కు చలాన్ విధించారు. అయితే ఇలాంటి సంఘటనలు మరెన్ని జరుగుతున్నాయో అని వాహనదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## సహకార సంఘ చట్టాలపై అవగాహన అవసరం



**మహబూబాబాద్,జనవరి10,(ప్రభాతవార్త**

చట్టాలపై సరైన అవగాహన ఉన్నప్పుడే వాటిని సమర్ధవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని అవగాహన కొసమే శిక్షణ ఉపయోగపడుతుందని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ తెలిపారు. బుధవారం ఐడిఓసిలో చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను తమ తమ సంఘాలలో అమలు చేసి సంఘాల రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. కాకతీయ సహకార కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. యాకుబ్ పాల్గొని శిక్షణ అర్హులకు సామాగ్రిని అందజేశారు. కాకతీయ సహకార కళాశాల పనితీరు, శిక్షణకు వారు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజయ్య, వెంకటేశ్వర్లు అద్యాపకులుగా శిక్షణ నిర్వహించారు. సహకార సంఘాల చట్టం రూల్స్, సంఘం నియమావళిని గురించి కులంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.వి రాజశేఖర్‌రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రర్‌లు ఎం.ప్రవీణ్, రాజేష్, సయ్యద్ గౌస్, సినియర్ ఇన్స్పెక్టర్‌లు ఎండి.యాకుబ్‌అలీ, అఫ్జలుద్దీన్, శ్రీనివాస్, గోపినాథ్, రాణి, శ్రీలక్ష్మి, వివిధ సంఘాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో మరణిస్తే ఫీజు కడితేనే శవం బయటకు

**-నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులను రద్దు చేయాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్**

**మహబూబాబాద్,జనవరి10,(ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలపై తగు చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వైద్యాధికారి అంబరిషకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అయినందున జిల్లాలో ఉన్న అమాయక గిరిజన ప్రజలను ఆసరాగా చేసుకొని కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యాజామాన్యాలు వీదికొక ఆసుపత్రిని ఏర్పాటు చేసుకొని వైద్యశాఖ నియమనిబంధనలు పాటించ కుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సామాన్యుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయా ఆసుపత్రుల్లో సరైన సామాగ్రి, మిషనరీస్ లేకున్నా రోగులకు సర్జరీల పేరుతో సరైన సమయంలో సర్జరీలు చేయకుండా రోగులు చనిపోయే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చనిపోయిన మృతుల కుటుంబ సభ్యుల నుండి ఆసుపత్రి ఫీజు కడితేనే శవాలను బయటకు పంపించ కుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అదేవిధంగా పలు ఆసుపత్రులకు పార్కింగ్ సౌకర్యం లేకుండా విచ్చలవిడిగా పర్మిషన్‌లు తీసుకుంటూ కనీస నియమనిబంధనలు పాటించకుండా రోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. ఇప్పటి నుండి ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ఆసుపత్రుల్లో రేట్ల



పట్టికను ఏర్పాటు చేసి నియమనిబంధనలు పాటిస్తూ అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులకు మాత్రమే పర్మిషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిబంధనలు పాటించకుండా ఉన్న ఆసుపత్రులను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీనాయక్, శ్రీనునాయక్, మల్సూర్‌నాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**మహబూబాబాద్,జనవరి10,(ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో జమాండ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం స్వయం పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో చక్కగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపుదల కోసమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారిలో ప్రతిభను ఇతరులకు చెప్పడానికే ఈ ప్రోగ్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా టి.బ్రహ్మం, కో కన్వీనర్‌గా శ్రీవాణి, మధుసూదనచారిలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్జిగా రామకృష్ణ, శ్యాంప్రసాద్, చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో డిఈవో మేఘన, ఏఎంవోగా మానస, హెచ్.ఎంగా



ఐశ్వర్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్ రమేష్, వార్డు కౌన్సిలర్ బండి ఇందిరావెంకన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కంప్యూటరీకరణను వేగవంతం చేయాలి

**మరిపెడ,జనవరి10,(ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారెంటి పథకాల్లో భాగంగా ప్రజాపాలనలో స్వీకరించిన ధరఖాస్తుల కంప్యూటరీకరణను వేగవంతం చేయాలని మున్సిపాలిటి కమిషనర్ రాజు అన్నారు. బుధవారం ప్రజాపాలనలో స్వీకరించిన ధరఖాస్తుల కంప్యూటరీకరణను పరిశీలించారు. ప్రతి ఒక్క ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి కంప్యూటర్‌లలో పొందుపర్చాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. మున్సిపాలిటి పరిధిలో మొత్తం 4965ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరుగ్యారెంటి పథకాలను వర్తింపజేసే విధంగా మావంతు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి మేనేజర్ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన కృష్ణారెడ్డి

**మహబూబాబాద్,జనవరి10,(ప్రభాతవార్త**



ఇటీవల మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ను బుధవారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ జనరల్ సెక్రటరీ వల్లూరి కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్నారని, వ్యవసాయ ఆధారిత కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, ధరణిలో లోటుపాట్లు వలన రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వాటిని సవరించాలని, మహబూబాబాద్‌జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా కృషిచేయాలని కోరారు.

## రెడ్యాల ఆశ్రమ పాఠశాల తనిఖీ



**మహబూబాబాద్‌రూరల్,జనవరి10,(ప్రభాతవార్త**

జిల్లా గిరిజన సంక్షేమశాఖ డిడి ఆదేశంలో భాగంగా ప్రత్యేక గెజిటెడ్ ఉపాధ్యాయులు పోరిక గాంగు నేతృత్వంలో ప్యానల్‌టీం అదికారులు రెడ్యాల ఆశ్రమ బాలుర పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను, కంప్యూటర్ కేంద్రాన్ని, వంటగది, బోధన తీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను రాతపుస్తకాలను, పరీక్షల మూల్యంకణాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. పూర్తి నివేదికను శాఖ కమిషనర్ హైద్రాబాద్ కార్యాలయానికి పంపించినట్లు బృందం అధికారి పోరికర గాంగునాయక్ తెలిపారు. ఈబృందంలో విషయ నిపుణులు స్వామి, శ్రీలత, రమాదేవి, లక్ష్మి, సరస్వతి, వీరస్వామి, పూల్‌సింగ్, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

## బిబినాయక్ తండాలో వికాసిత్ భారత్

**కురవి,జనవరి10,(ప్రభాతవార్త**



మండలంలోని బిబినాయక్ తండాలో బుధవారం గ్రామ సర్పంచ్ బోడ శ్రీను ఆధ్వర్యంలో ఈజీఎస్ గ్రామసభ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్యులు ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ప్రజలు పరిశుభ్రంగాఉంటూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనారోగ్యం సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*నర్సింహులపేట,జనవరి 10, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ భారతి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విఫ్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ పాల్గొనటం జరుగుతుందన్నారు.సమావేశానికి ప్రజాప్రతినిధులు,అధికారులు విధిగా హాజరుకావాలని తెలిపారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి : ఎస్సై

*నర్సింహులపేట,జనవరి 10, ప్రభాతవార్త*



క్రీఢలు మానసికోల్లాసాన్ని కలిస్తాయని సతీష్ కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో బహుజన సమాఖ్య ఐఖ్య వేధిక ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడా ఉత్సవాలు నిర్వహించగా,ఎస్సై ముఖ్య అతిధిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్,ఉన సర్పంచ్ ఉప్పలయ్య,నాయకులు రామకృష్ణ,సోమలింగం,యూత్ నాయకులు ప్రవీణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో నిష్టగా అయ్యప్పస్వాముల ఇరుముళ్ళు

### -శరణుఘోశులతో మారుమ్రోగిన శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీదర్మశాస్త్ర పీఠం అయ్యప్ప మాలధారణదారణ స్వాములకు ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీగోదాదేవి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో బుధవారం గురుస్వామి ప్రసన్నస్వామి, స్థానిక గురుస్వాములతో కలిసి అయ్యప్ప మాలధారణ స్వాములకు, గురుస్వాములకు స్వామియే శరణమయ్యప్ప అంటు శరణుఘోశుల స్మరణాల నడుమ భక్తి పరవశంతో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములు ఆలయంలో పీఠం ఏర్పాటు చేసుకొని నిత్యం సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమ సమయాలలో, మద్యాహ్నం బిక్షకు ముందు చన్నీటి స్నానాలు ఆచరించి, సాత్విక ఆహారం తీసుకుంటు 41రోజులు కఠిన నియమాలు పాటిస్తు నిష్టతో పూజలు నిర్వహించడం జరిగింది. చేసిన దీక్ష శబరమల అయ్యప్ప స్వామి దర్శించుకొని మొక్కులు సమర్పించుకొనుటకు సంబందిత ఇరుముళ్ళు వేసుకొని అయ్యప్ప సన్నిదానంలో స్నానాలు ఆచరించి పదునెట్టాంబడి ఎక్కి మణికంఠను దర్శించుకొని ఇరుముడి సమర్పించుకోవడం జరుగుతుంది. ఇరుముడి ధరించిన గురుస్వాములు, అయ్యప్ప స్వాములను తమ బందువులు, భక్తులు దండలు వేసి మొక్కుకోవడం, స్వాముల, భక్తులు స్మరించిన అయ్యప్ప శరణాలతో లక్ష్మీనారాయణస్వామి ఆలయఆవరణమంతా మారుమ్రోగింది. స్వాముల బంధువులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం ప్రతియేటా లాగే గురుస్వామి వల్లపుదాసు వెంకటేశ్వర్లు స్వామి సునిత దంపతులు స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. స్వాములు ఇరుముళ్ళు ముగించుకుని శబరిమలైకి పయనమయి స్వామియే శరణమయ్యప్న అంటు ఇరుముళ్ళు నెత్తినబూని నడకన నగరసంకీర్తన చేస్తు ఊరుచివరన దర్గావద్ద దర్శించుకుని టెంకాయలు కొట్టి శబరిమలై బయలుదేరారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ స్వామి, తోడేటి విజయరాముడుస్వామి, తానం కొండల్‌రెడ్డిస్వామి, వీరబత్తిని రాముస్వామి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తాళ్ళూరి రవీందర్‌స్వామి, గద, కత్తి, గంట, కన్నె స్వాములు జయశంకర్‌స్వామి, పసుపులేటి రమేష్ స్వామి, గంగావత్ అరుణ్‌స్వామి, నారాయణస్వామి, బిక్షపతిస్వామి, కిషోర్‌స్వామి, మండాశ్రీనుస్వామి, రజనీస్వామి, సంతోష్‌స్వామి, తాళ్ళపల్లి రాహుల్‌స్వామి, తోడేటిరాహుల్ స్వామి, సాయికిరణ్‌స్వామి, ఐలీ రవీందర్‌స్వామి, బందువులు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*



దేశప్రధాని మోది కేంద్రప్రభుత్వం ఆద్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతాపార్టి మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పెద్ద,చిన్న కిష్టాపురం గ్రామాలలో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి పార్టి మండల అద్యక్షులు జస్వంత్ ఠాకూర్ అద్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గోని ప్రజలకు వివరిస్తు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పేదలకోసం కనీస మౌళిక సదుపాయాలకల్పన, అణగారిన వర్గాలకు సామాజికభద్రత, ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే భారి ఆరోగ్యహామీ కార్యక్రమం, సాధికారతపై మహిళలకు భరోసా పథకాలు, రైతు సంక్షేమానికి భరోసా పథకాలు ప్రభుత్వ అమలు చేస్తుందని అన్నారు. చిరువ్యాపారస్థులు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగపడే ముద్రలోనులు, కులవృత్తులకు సహాయంగా నిలిచే విశ్వకర్మ లోన్లు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులు జస్వంత్ ఠాకూర్, జిల్లా నాయకులు జంపాల శ్రీను, మండల నాయకులు వెంగళి బుచ్చిబాబు, బిక్షపతి, వీరస్వామి, వెంకన్న, తదితరులున్నారు.

## నేనుసైతం క్యాలెండర్ ఆవిష్కరణ

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి10,ప్రభాతవార్త*



నేను సైతం స్వచ్ఛంద సేవాసంస్థ బాధ్యులు గత 16సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కార్య క్రమాల చిత్రాలతో రూపొందించిన 2024క్యాలెండర్ ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని వీరభవన్‌లో పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిద్య సంరక్షణ కోసం గత కొన్ని సంవత్సరాల నుండి అనేక స్ఫూర్తిదాయక కార్యక్రమాలునిర్వహిస్తుందని కొనియాడారు. నేనుసైతం కుటుంబ సభ్యులు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి, నేనేసైతం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభాని, ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, పాండురంగాచారి, తండ సందీప్, మంద శంకర్, మేక వీరన్న, నక్క నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్ల పరిశీలన

*ఐనవోలు,జనవరి10,ప్రభాతవార్త*

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయాన్ని హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గూప్తా,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వన్ పాషా బుధవారం సందర్శించి ఆలయ ఆవరణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు.పారిశుద్ధ్య నిర్వహణ కోసం కారి ్మకులు,చెత్త కుండీలు,వాటర్ ట్యాంకర్లతో పాటు భక్తుల సౌకర్యార్ధం కోసం వివిధ అంశాలపై ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి,ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ భీమ్‌రావు,ఎంపీడీవో వెంకటరమణ,తహశీల్దార్ విక్రమ్‌కుమార్,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్,ఎస్సై గైకడి అనిల్ కుమార్,ఆలయ జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

*ఇనుగుర్తి, జనవరి 10, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993..94లో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం 10వ తరగతి విద్యార్థులు 64మందికి స్టడి మెటీరియల్‌ను అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఇంటర్ విద్యతోపాటు ఉన్నత విద్యకు తమవంతు ఆర్థిక సహాకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి రజని కుమార్,బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,పూర్వ విద్యార్థులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,అనుమాండ్ల యాకుబ్‌రెడ్డి,ఎండి అమీర్,శ్యామల వెంకన్న,వద్దిరాజు శ్రీనివాస్,కొలిపాక నారాయణ,పెద్దూరి రమేష్,ప్రేమ్ చందర్,కుంచాల రజిని,కొడకండ్ల సుజాత,ఈగల రజిత,ఎచ్ఎం రూపారాణి,పిఈటి కొమ్ము రాజేందర్,ఉపాధ్యాయులు యాకయ్య,దేవేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన వారికి గుర్తింపు లభిస్తుంది

*నర్సింహులపేట,జనవరి 10, ప్రభాతవార్త*



క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందని ప్రభుత్వ విఫ్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి,జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి తోట సురేష్ చేతుల మీదుగా మానుకోట జిల్లా జెర్సిని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ....ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కొమ్ములవంచ ఉపసర్పంచ్ లక్ష్మన్,కబడ్డీ క్రీడాకారుడు విజయ్,కాంగ్రేస్ పార్టీ నాయకులు భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## బడిబయట పిల్లల సర్వే పూర్తి

*పెద్దవంగర,జనవరి10,ప్రభాతవార్త*



తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు డిసెంబర్11,2023నుండి జనవరి 10,2024 వరకు బడిబయటి పిల్లలపై కమ్యూనిటి రిసోర్స్ పర్సన్స్ విజయవంతంగా సర్వే నిర్వహించారు. ఈ రోజుతో మొత్తంగా పెద్దవంగర మండలంలో 22మంది బడిబయట పిల్లలుగా గుర్తించబడడం జరిగిందని పిఆర్‌పిలు తెలిపారు. బుధవారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో ఇద్దరిని బడి బయట పిల్లలుగా గుర్తించామన్నారు. తిరుపాటి ప్రవీణ్, శార్ల మౌనిక అనే విద్యార్థులను గంట్లకుంట ప్రాథమికొన్నత పాఠశాలలో 5వ తరగతి అడ్మిషన్ ఇప్పించి పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు నీరటి రమాదేవి, వేముల సంతోష్, ప్రధానోపాద్యాయులు శ్రీనివాసరావు, విద్యాకమిటీ చైర్మన్ పయ్యావుల సమ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందన్నారు.

# గ్రామీణ క్రీడల ద్వారానే క్రీడాకారులకు గుర్తింపు

**గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి గ్రామీణ క్రీడోత్సవాలు ఎంతగానో దోహద పడతాయని, క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణిలు కోరారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో అక్కడి కొమురంభీం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్‌జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడోత్సవాలను బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్యతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు, శారీర ధారుఢ్యానికి క్రీడలు ఎంత గానో దోహదపడతాయని, సెల్‌ఫోన్లకే పరిమితమై శారీరక శ్రమను పూర్తిగా మరిచిపోయిన యువత క్రీడలవైపు దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులు కూడా కేవలం విద్యార్థనే కాకుండా మానసికోల్లాసానికి అవసరమైన క్రీడలను కూడా నేర్చుకోవాలని, వాటిల్లో తగిన గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. గ్రామంలో క్రీడాకారుల కొరకు స్థలాన్ని కేటాయించడానికి కృషి చేస్తామన్నారు. క్రీడోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు, రాజకీయాలకు తావివ్వవద్దని కోరారు.





ధనసరి సూర్య మాట్లాడుతూ మట్టెవాడ ప్రాంతంలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, రాష్ట్ర మంత్రిగా సీతక్క వాటి పరిష్కారం కొరకు ప్రయత్నిస్తారని అన్నారు. గ్రామాలలో క్రీడోత్సవాలు నిర్వహించే సాంప్రదాయాన్ని నిరంతరం కొనసాగించాలని కోరారు. సభలో గ్రామానికి చెందిన కబడ్డి క్రీడాకారుడు దివంగత తాజుద్దీన్‌ను స్మరించుకుంటూ ఆయన ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఇదిలా ఉండగా గ్రామానికి విచ్చేసిన ధనసరి సూర్యకు కొమురంభీం యూత్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. తొలుత గ్రామ సెంటర్‌లో ఉన్న కొమురంభీం విగ్రహానికి సూర్య పూలమాలలు వేసి నివాళులర్పించగా ఆ తర్వాత క్రీడా ప్రాంగణం వరకు డోలు నృత్యాలతో ర్యాలీగా క్రీడా ప్రాంగణం వరకు చేరుకున్నారు. అనంతరం జెండా ఎగురవేసి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్య, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు రూ.5 వేల చొప్పున, ఎంపిడిఓ రోజారాణి రూ.3వేలు క్రీడోత్సవాలకు విరాళంగా అందజేసారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రీడోత్సవాలకు సంబంధించి వాలీబాల్, కబడ్డీ క్రీడలకు 120 టీంలు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. షటిల్ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఈసం సంధ్య, ఎసిఎంఓ వీరులాల్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్, వాసం వీరస్వామి, ఉప సర్పంచ్‌లు అంగోతు రమేష్, లింగాల అనిల్, సాగర్‌రావు, ఒలంపిక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రేగపాపయ్య, కొమురంభీం యూత్ ప్రతినిధులు ఈసం రమేష్, రేగ శ్యాంకుమార్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రం మార్పు..?

### అయోధ్యాపురం నుండి గూడూరుకు

**గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త**

ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి మండలంలో కొనసాగుతున్న మూడు పరీక్షా కేంద్రాల్లో ఒక కేంద్రాన్ని మార్పు చేస్తున్నట్లు తెలిసింది. సంబంధిత అధికారులు ఆ దిశగా చర్యలకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఈ విద్యాసంవత్సరంలో మార్చి మాసంలో ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ విద్యాశాఖ ఇప్పటికే షెడ్యూలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పరీక్షా కేంద్రాల్లో వసతుల పరిశీలన, పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి అధికారులు దృష్టి సారించి ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గూడూరు మండలంలో కూడా మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలిసింది. గత విద్యా సంవత్సరం వరకు మండలంలో మూడు ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను నిర్వహించారు. అందులో రెండు గూడూరులోని ఉన్నత పాఠశాలల్లో, మరొకటి మండలంలోని అయోధ్యాపురం హైస్కూల్‌లో నిర్వహించారు. కాగా అయోధ్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షాకేంద్రం భద్రత దృష్ట్యా సరిగా లేదని పైగా మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున నిర్వహణ ఇబ్బందికరంగా మారినట్లు స్థానిక అధికారులు విద్యాశాఖ ఉన్నతాధికారులకు మూడు మాసాల క్రితం నివేదికలు అందజేసినట్లు సమాచారం. ఈ పరీక్షా కేంద్రంలో గత సంవత్సరం చోటు చేసుకున్న ఓ సంఘటనను కూడా అధికారులు సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. దీంతో పరీక్షా కేంద్రాలు మండల కేంద్రంలోనే అందుబాటులో ఉండాలన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న అధికారులు అయోధ్యాపురంలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు మార్చేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిసింది. పరీక్షా కేంద్రం నిర్వహణకు సంబంధించిన అన్ని హంగులు ఈ ఆశ్రమోన్నత పాఠశాల భవనసముదాయానికి ఉన్నాయని, ప్రాంగణం ఇందుకు అనుకూలంగా ఉందని



స్థానిక అధికారులు తమ ప్రతిపాదనల్లో పేర్కొన్న క్రమంలో విద్యాశాఖ అధికారులు కూడా ఇందుకు సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కాగా మండలంలోని అయోధ్యాపురం హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాన్ని బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు మారుస్తున్న విషయం వాస్తవమేనని, ఆ దిశగా అధికారులు చేపట్టిన కసరత్తు పూర్తయిందని, రెండుమూడు రోజుల్లో దానికి సంబంధించిన ఉత్తర్వులు కూడా వెలువడే అవకాశం ఉందని విద్యాశాఖ జిల్లా అధికారి ఒకరు తెలిపారు. దీంతో ఈ విద్యాసంవత్సరం ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేయనున్న మూడు పరీక్షా కేంద్రాలు గూడూరు మండల కేంద్రంలోనే కొనసాగనున్నాయి.

# విధినిర్వహణలో అంకితభావం గుర్తింపు తెస్తుంది



**గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు తమ విధినిర్వహణలో అంకితభావంతో అందించే సేవలే వారికి జీవితకాలం తగిన గుర్తింపునిస్తాయని నోడల్ హెచ్ఎం సిహెచ్ భిక్షపతి అన్నారు. గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన హెచ్ఎం ఎ.స్వరూప, ఉపాధ్యాయులు సంధ్యారాణి, యాకుబ్‌ల వీడ్కోలు సందర్భంగా బుధవారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హెచ్ఎంగా స్వరూప తాను పనిచేసిన కాలంలో పాఠశాల నిర్వహణకు సంబంధించి మంచి పేరు తెచ్చుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం స్వరూపతో పాటు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రస్తుత హెచ్ఎం సుజాత, సిఆర్‌పి శోభన్‌రెడ్డి, ఉపాధ్యాయులు స్వామి, అనిత, ఉమారాణి, సునీత, జయశ్రీ, రాజ్యలక్ష్మి, రమాదేవి, భారతి, శ్రీలత పాల్గొన్నారు.




## వేంకటేశ్వరాలయంలో ఘనంగా గోదాదేవి పూజ

**కేసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**



పవిత్ర ధనుర్మాసోత్సవాలలో భాగంగా కేసముద్రం శివారు అమీనాపురం గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదాదేవి అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు చేసారు. నూతన వధువుగా ముస్తాబు చేసి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ధనుర్మాసోత్సవాలలో భాగంగా ఈనెల 12న కూడారై నిర్వహణ ఉంటుందని, ఈ సందర్భంగా 108 గంగాళాలతో శ్రీ రంగనాథస్వామి ప్రసాదం సమర్పించి ఉత్సవాలలో పాల్గొన్న దంపతులకు ఆ ప్రసాదాన్ని అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 14న ఆలయ ప్రాంగణంలో నిర్వహించే శ్రీగోదా రంగనాథుల కళ్యాణోత్సవానికి భక్తులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వోలం మురళి, ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, ధర్మకర్తలురాజేశ్వరరావు, వద్దిరాజు దేవేందర్, నర్సయ్య, విష్ణు సహస్రనామ పారాయణ బృందం పాల్గొన్నారు.

## ఐకెపి విఓఎలకు చీరెల పంపిణి

**కేసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**



మండలంలో పని చేస్తున్న ఐకెపి విఓఎలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులుగా చీరెలను పంపిణీ చేసారు. ఈమేరకు బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి కేసముద్రం మండలానికి చెందిన 53 మంది విఓఎలకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మిగౌడ్ అందజేసారు. ఈ సందర్భంగా మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న మాట్లాడుతూ సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. విఓఎల మండల అధ్యక్షురాలు తీగల సునిత మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా తమను గుర్తించి సహ యసహకారాలు అందిస్తున్న సమ్మిగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండ లంలో స్వయంసహాయక సంఘాలను బలోపేతం చేయడంలో ఎంతో కృషి చేస్తున్న విఓఎలకు తగిన గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. విఓఎల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేరాల భద్రం, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, కొమ్మాల కళావతి, సమాఖ్య ప్రతినిధులు సాంబయ్యగౌడ్, శాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించిన సర్పంచ్

**గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని బొద్రాయి నుండి పాకాల వాగు వరకు రహదారి మరమ్మతుల పనులను సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ బుధవారం ప్రారంభించారు. బొద్రాయి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మీదుగా కోడి చెరువు అలుగుల నుండి పాకాల వాగు వరకు ఉన్న రహదారిని మెరుగు పరచేందుకు ఈ మరమ్మతు పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హెచ్చు శివకృష్ణ, వేములపల్లి జయశ్రీ, బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్, గోపగాని యాదగిరి, మండల మల్లేష్, బుర్ర శ్రీనివాస్‌రెడ్డి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలి

**మొదటి పేజి తరువాయి :**

702నిర్మాణాలు జరిగినట్లు వివ రించారు. జిల్లాలో ఆసరా పెన్షన్ల కింద 27కోట్లు చెల్లించడం జరుగుతుందన్నారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెట్ మిషన్ కింద స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంద న్నారు. అనంతరం జిల్లా పంచాయతీరాజ్ ఆధ్వ ర్యంలో చేపడుతున్న పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంప్లాయిమెంట్ జనరే షన్ మార్కెట్ మిషన్ కింద నిరుద్యోగ యువ తకు ఉపాధి కార్యక్రమాలపై నైపుణ్యత పెంచే దిశగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటకు



ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాపరిషత్ సీఈవో రమాదేవి, గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి సన్యాసయ్య, డిప్యూటి సీఈవో నర్మద, పంచాయతి అధికారి హరిప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో పోటీపడాలి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,ప్రభాతవార్త

నేటి సమాజంలో దివ్యాంగులు అన్నిరంగాల్లో పోటీపడాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి అంబరీష అన్నారు. డడబ్ల్యూవో వరలక్ష్మి ఆధ్వ ర్యంలో బుధవారం స్థానిక ఐఎంఏ హాలులో దివ్యా ంగుల దినోత్సవం, లూయిస్‌బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివ్యాం గులకు అవయవాలు మాత్రమే లోపం అని మేదస్సులో మాత్రం సకలాంగులతో పోటీ పడొచ్చ న్నారు. అందరు కలసికట్టుగా ఉండి తమ హక్కులను సాదించుకోవాలన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. చెస్ పోటీల్లో వరుసగా రెండవసారి జిల్లా ప్రధమ స్థానంలో నిలిచి మెడల్ సాదించిన జమ్ముల వేణుకు మెడల్ అందజేసి అభి నందించారు. క్యారం, ట్రైసైకిల్, షాట్‌పుట్, త్రోబాల్ విభాగాల్లో గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యా ంగుల సంఘం నాయకులు బూర్ల ఉపేందర్‌గౌడ్, రవి, శంకర్, సారయ్య, దివ్యాంగులు శ్రీను, రమేష్, వెంకన్న, శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్ధాల నివారణకు చర్యలు తీసుకోండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**కాలేజీల్లో కమిటీలు, కాలనీల్లో ఫిర్యాదులకు డ్రాప్ బాక్స్ ఏర్పాటు**

**తక్షణమే టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి**

**మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాపై అధికారులతో సమీక్ష**



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



మత్తు పదార్ధ రహిత జిల్లాగా వరంగల్‌ను తీర్చి దిద్దడం అధికారుల సమన్వయంతోనే సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్సు (ఎఎన్‌టిఎఫ్) జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, డ్రగ్స్ ముప్పును రూపు మాపడానికి కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు అలవాటు పడి యువత వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితువు పలికారు. నార్కోటిక్స్ ఆధ్వర్యంలో బృందాలను నియమించడ, మేజర్ కాలనీలో గస్తీ ముమ్మరం చేయాలని, గత సమావేశంలో జరిగిన అంశాలపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. విద్యాశాఖ ద్వారా యువత మత్తు పదార్ధాలకు బానిస కాకుండా కాలేజీల్లో అవగాహన సదస్సుల ద్వారా నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా కాలేజీలు, రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా నివారిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 30 కేసులు నమోదు చేశామని, పోలీసు శాఖ ద్వారా కొన్ని గుర్తించిన ప్రత్యేక ఏరియాల్లో మిల్స్ కాలనీ, శివనగర్, మట్వాడ ఏరియాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా మత్తు పదార్ధాలకు బానిసై ఆస్పత్రికి వచ్చి చికిత్సలు, మరియు రోగి అభిప్రాయాన్ని సేకరించాలని, మత్తు తీసుకోవడం వల్ల జరిగే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించాలన్నారు. చత్తీస్‌ఘడ్, మల్కన్‌గిరి, చింతూరు, భద్రాచలం ఏరియాల నుంచి గంజాయి అక్రమ రవాణా జరగకుండా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా గంజాయి పంటను పండించడం గాని, రవాణా చేయడం గాని జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిసిపి రవీందర్, జిల్లా వ్యవసాయాధికారి ఉషా దయాల్, విద్యాశాఖాధికారి వాసంతి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ, వరంగల్ ఏసిపి కిషన్, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి ఆర్. లక్ష్మణ్ నాయక్, నార్కోటిక్స్ సిఐ సురేష్, నిరంజన్ పాల్గొన్నారు.

## లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇంచార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## టీఎస్‌జీఆర్ఇఎ జిల్లా డైరీ, కాలమాని ఆవిష్కరించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



టీఎస్‌జీఆర్ఇఎ జనగామ జిల్లాకు చెందిన డైరీ, కాలమాని ని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ట్రెజరీ అధికారి కార్యాలయంలో డీటీఓ నరసింహారెడ్డి, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్‌తో కలిసి మర్యాద పూర్వకంగా డైరీ, కాలమాని ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జీఆర్ఇఎ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిబాబు, మహబూబ్‌రెడ్డి, జగదీశ్వరచారి, లక్ష్మీనారాయణ, అఫ్జల్, జబ్బార్, జానిమియా, ఆజం, మల్లి, మునీరుదీదన్, భిక్షపతి, కృష్ణ, ప్రేమ్ కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, రియాజుద్దీన్, లతీఫ్ షరీఫ్, కోటేశ్వరరావు, ప్రకాష్, ఆంజనేయులు, విమలాదేవి, హేమలత, సోమయ్య, పాశం రామ్‌రెడ్డి, రామన్న, హంజుద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ బియ్యం లక్ష్యం గడువులోగా పూర్తిచేయాలి

రఘునాథపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త :



మండలం లోని ఖిలాషాపూర్ గ్రామ శివా రులో గల పీఎంఆర్ రైస్ మిల్‌ను జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీ లించారు. ఈసందర్భంగా మిల్లు యజమానులతో ఆయన మాట్లా డుతూ యాసంగికి సంబంధించిన కస్టమ్ రైస్‌మిల్లింగ్ లక్ష్యాలను గడువు లోగా పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. అనం తరం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సంద ర్భంగా స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ కంప్యూటరీకరణను తనిఖీ చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాల నమోదు ప్రక్రి యను వేగ వంతంగా పూర్తి చేయాలని సంబంధిత డాటా ఎంట్రీ ఆపరే టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీఎస్‌ఓ రోజారాణి, విజయ డైరీ స్పెషల్ ఆఫీసర్ ధన్‌రాజ్, ఎంపీడీవో మహ్మద్ హాషీం, డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్లోలెర్నర్స్‌ను అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాదించే విధంగా చూడాలి

మహబూబాబాద్‌రూరల్,జనవరి10, ప్రభాతవార్త



పదొవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నవేళ ఉపాధ్యాయులు పదొవ తరగతి విద్యార్థులపై దృష్టిసారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పదొవతరగతి విద్యార్థుల విషయంలో స్కూల్ కాంప్లెక్స్‌స్థాయిలలో రివ్యూ నిర్వహించి స్లో లెర్నర్స్ అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాదించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్.ఎంలు పాల్గొన్నారు.